జనం రిపోర్టర్
జనం
జనశ్రేయస్సే మా ధ్యేయం
# జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న
జనం రిపోర్టర్
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948

సంపుటి : 01 సంచిక : 198, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -13 - నవంబర్ - 2024
Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## సోషల్ మీడియాలో నాపై ప్రచారాన్ని జగన్ ప్రోత్సహించారు: షర్మిల


2


- సోషల్ మీడియా పోస్టుల అంశంపై షర్మిల స్పందన
- జగన్ వద్దు అని చెప్పి ఉంటే తప్పుడు ప్రచారం ఆగేదని వెల్లడి
- వైసీపీ సోషల్ మీడియా ఓ సైతాన్ ఆర్మీలా తయారైందని విమర్శలు
- ఇప్పటివరకు పట్టుబడింది విషనాగులేనని వ్యాఖ్యలు
- విషనాగులతో పాటు అనకొండను కూడా పట్టుకోవాలని సూచన

## కూటమి సర్కార్ దూకుడు




గురుకులాలు, వసతిగృహాల్లో మౌలిక వసతులకు భారీగా బడ్జెట్ కేటాయింపు..

- రూ. 8 కోట్లు, విదేశీ విద్యాధరణ పథకానికి రూ. 36.11 కోట్లు బడ్జెన్‌ను కేటాయింపు
- గురుకులాలకు పునరుద్ధరణ పనులు పునఃప్రారంభించేలా కార్యచరణ
- వసతిగృహాల్లో వసతి సౌకర్యాలు కల్పించేందుకు బడ్జెట లో భారీగా నిధులు



అమరావతి, : కూటమి ప్రభుత్వం వెనుకబడిన తరగతుల విద్యార్థులు చదువుతున్న గురుకులాలు, వసతిగృహాల్లో వసతి సౌకర్యాలు కల్పించేందుకు బడ్జెట లో భారీగా నిధులు కేటాయించింది. బీసీ గురుకులాలకు ఆర్థిక చేయూత కోసం రూ. 361.64 కోట్లు, గురు కులాల భవనాల నిర్మాణానికి రూ. 10 కోట్లు, వసతిగృహాల్లో మౌలిక వసతులకు మిగతా..2లో

## తెలంగాణ సీఎం వచ్చి అబద్ధాలు చెప్పాడు : మహారాష్ట్రలో కిషన్ రెడ్డి ఆగ్రహం



కాంగ్రెస్ చేసిన మోసాలు చెప్పేందుకే తాను వచ్చానన్న కిషన్ రెడ్డి
ఆరు గ్యారెంటీలు, 420 హామీలు కాంగ్రెస్ అమలు చేయలేదన్న కేంద్రమంత్రి
మహారాష్ట్ర ప్రజలను కూడా మభ్యపెట్టాలనుకుంటున్నారని విమర్శ

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు వచ్చి అబద్ధాలు చెప్పారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ముంబైలో ఎన్నికల మిగతా..2లో

## ఖర్గే తెలంగాణకు వచ్చి మేకల వ్యాపారం ఎంత బాగా నడుస్తుందో చూడాలి: కేటీఆర్ ఎద్దేవా


2

- తెలంగాణకు కాంగ్రెస్ అతిపెద్ద మేకల వ్యాపారిని అందించిందని ఎద్దేవా
- ఎమ్మెల్యేలను మేకలు, గొర్రెలను కొంటున్నట్లు కొంటున్నారని విమర్శ
- ఆయారాం... గయారాం సంస్కృతిని ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ అని మండిపాటు

## మంత్రి లోకేశ్ కృషితో రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి


2లో

రూ. 65 వేల కోట్ల పెట్టుబడులకు రిలయన్స్ ఎనర్జీ సంసిద్ధత
నేడు సీఎం చంద్రబాబు సమక్షంలో అవగాహన ఒప్పందం
వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే మంత్రిగా లోకేశ్ లక్ష్యం

## అటు కేటీఆర్, ఇటు రేవంత్..
## ఢిల్లీ చేరిన తెలంగాణ రాజకీయం. అసలేం జరుగుతోంది?

- ఈ కారణంగానే తెలంగాణ పాలిటిక్స్ ఔట్ ఆఫ్ స్టేషన్‌గా మారాయి
- ఎమ్మెల్సీ ఎన్నికలతోపాటు కేబినెట్ విస్తరణపై పార్టీ పెద్దలతో చర్చిస్తారనే టాక్ వినిపిస్తోంది
- ఇప్పటికే ఢిల్లీలో పర్యటిస్తున్న కేటీఆర్.. పలువురు కేంద్ర పెద్దలను కలిసే పనిలో ఉన్నారు
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం కోసం ముంబై చేరుకున్నారు కిషన్‌రెడ్డి
- దీంతోపాటు రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపై హైకమాండ్‌కు వివరించనున్నారు



హైదరాబాద్ : తెలంగాణ రాజకీయ హస్తినకు చేరింది. ఇప్పటికే బీఆర్‌ఎస్ నేత కేటీఆర్ ఢిల్లీలో ఉండగా. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి కూడా ఢిల్లీ పయనమవుతున్నారు. మంగళవారం రేవంత్ ఢిల్లీ పర్యటనకు . దీంతో ఢిల్లీలో అసలేం జరగబోతోందన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఈ కారణంగానే తెలంగాణ పాలిటిక్స్ ఔట్ ఆఫ్ స్టేషన్‌గా మారాయి. మూడు పార్టీల ముఖ్య నేతలు రాష్ట్ర పాలిటిక్స్‌పై రాష్ట్రం దాటి విమర్శలు చేసుకోవడం హాట్‌టాపిక్‌గా మారాయి.

## అంతరిక్షంలో విద్యుత్తు ఉత్పత్తి


2

2030 నాటికి అంతరిక్ష ఆధారిత సౌర విద్యుత్తు కేంద్రం
ఐస్‌లాండ్‌తో యూకే సంస్థ స్పేస్ సోలార్ ఒప్పందం

## ప్రపంచానికి పెను సవాల్‌గా వాతావరణ మార్పులు..
## 'బాకూ'లో మొదలైన కాప్-29


2

బాకూ, : 'పారిస్ ఒప్పంద' లక్ష్యాలు ప్రమాదంలో పడ్డాయని, మరోవైపు 2024 ఏడాదిలో ఉష్ణోగ్రతలు సరికొత్త రికార్డులను చేరుకోనున్నాయని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచానికి పెను సవాల్‌గా మారిన వాతావరణ మార్పులను కట్టడి చేసేందుకు ఐక్యరాజ్యసమితి నిర్వహిస్తున్న 'కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్' (కాప్)-29 సదస్సు సోమవారం అజర్ బైజాన్ రాజధాని 'బాకూ'లో ప్రారంభమైంది.

## 'డిజిటల్ ఆవిష్కరణల్లో రాష్ట్రం అగ్రగామి'


2

హైదరాబాద్ : డిజిటల్ ఆవిష్కరణల్లో తెలంగాణ దూసుకుపోతోందని తెలంగాణ సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హిటాచీ లిమిటెడ్ ఆధ్వర్యంలోని డిజిటల్ ఇంజినీరింగ్ సేవలందించే గ్లోబల్‌లాజిక్ హైదరాబాద?లో డెలివరీ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు హాజరై మాట్లాడారు. 'గ్లోబల్‌లాజిక్ కొత్త డెలివరీ సెంటర్ ప్రారంభోత్సవం మిగతా..2లో

## ఎమ్మెల్యేలతో తన అనుభవాలు పంచుకున్న సీఎం చంద్రబాబు


2

ఇవాళ ఏపీ అసెంబ్లీ సమావేశాలకు విరామం
ఎమ్మెల్యేలకు బడ్జెట్ పై అవగాహన కార్యక్రమం
తెలుగు రాష్ట్రాల్లో తానే సీనియర్ ఎమ్మెల్యేనన్న చంద్రబాబు
ప్రతి రోజూ కొత్త విషయాలు నేర్చుకుంటానని వెల్లడి

అమరావతి : ఇవాళ ఏపీ అసెంబ్లీ సమావేశాలకు విరా మం కావడంతో ఎమ్మెల్యేలకు బడ్జెట్ పై అవ గాహన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రజలు ఏం కోల్పోయారో చెప్పేందుకు నేను సిద్ధం.. ఏం పొందారో చెప్పేందుకు సిద్ధమా.. రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు చాలెంజ్


2

హైదరాబాద్ : పంద్రాగస్టులోపు సంపూర్ణ రుణమాఫీ చేస్తానని దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పారని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఎంతో భక్తితో వేములవాడ రాజరా జేశ్వర స్వామిని కొలుస్తారని.. అలాంటి రాజన్న మీద ఓట్టు పెట్టి రేవంత్ మాట తప్పాడని విమర్శించారు. వేములవాడ రాజన్న దర్శనం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. పాలకుడే పాపం చేస్తే ఆ రాష్ట్రానికి అరిష్టం పడుతుంది.. మిగతా..2లో

## ముగిసిన ప్రచారం.. వయనాడ్ సహా దేశవ్యాప్తంగా
# ఉప ఎన్నికలకు నేడే పోలింగ్..!

- కర్ణాటకలోని షిగ్గావ్, చన్నపట్న, సండూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు
- 683 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 1.37 కోట్ల మంది ఓటర్లు నిర్ణయిస్తారు
- పోలింగ్ సిబ్బందిని హెలిడ్రాపింగ్ ద్వారా 194 పోలింగ్ కేంద్రాలకు


2లో

నవంబర్ 13న జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. తొలి విడత ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 6గంటలతో నిలిచిపోయింది. తొలి దశలో మిగతా..2లో

## సోషల్ మీడియాలో నాపై ప్రచారాన్ని జగన్ ప్రోత్సహించారు: షర్మిల

అమరావతి : ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. సోషల్ మీడియాలో తాను కూడా బాధితురాలినేనని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టుల ద్వారా తనపై ప్రచారం వెనుక ఉన్నది జగనే అని స్పష్టం చేశారు. నాపై దుష్ప్రచారం జరుగుతుంటే ఆయన ఆపలేదు... దానర్థం ఏమిటి? ఆ అసభ్యకర ప్రచారాన్ని ఒకరకంగా ఆయన ప్రోత్సహించినట్టే కదా! అని షర్మిల వ్యాఖ్యానించారు. జగన్ వద్దు అని చెప్పి ఉంటే ఆ ప్రచారం అప్పుడే ఆగిపోయి ఉండేదని అన్నారు. వైసీపీ సోషల్ మీడియా ఓ సైతాన్ ఆర్మీలా తయారైందని పేర్కొన్నారు. వాళ్లకు వ్యతిరేకంగా ఉండేవారిపై సోషల్ మీడియాలో దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలు రాజకీయాల్లో కొనసాగాలంటే భయపడే పరిస్థితి తెచ్చారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పుడు పట్టుబడ్డ వాళ్లంతా విషనాగులేనని, ఆ సోషల్ మీడియా విషనాగులతో పాటు అనకొండను కూడా అరెస్ట్ చేయాల్సిన అవసరం ఉందని షర్మిల ఉద్ఘాటించారు. ఇక, అసెంబ్లీ సమావేశాలకు వెళ్లను అనడం జగన్ అహంకారానికి నిదర్శనం అని విమర్శించారు. జగన్ కు ఒకప్పుడు 151 స్థానాలు ఇచ్చిన ప్రజలు, ఇప్పుడు 11 స్థానాలకే పరిమితం చేశారని, జగన్ అక్రమాలు, అవినీతిని ప్రజలు గమనించారని షర్మిల వివరించారు. ప్రజల తీర్పుపై జగన్ కు గౌరవం ఉండాలని హితవు పలికారు. సభలో మైకు ఇవ్వలేదంటే, అది మీ స్వయంకృతాపరాధమే అని వ్యాఖ్యానించారు. వైసీపీ ఎమ్మెల్యేలకు ప్రజలు ఓట్లు వేసింది అసెంబ్లీకి వెళ్లడానికి కాదా? మరి ప్రజల ఓట్లతో గెలిచి అసెంబ్లీకి హాజరుకాకపోవడం అంటే ప్రజలను వెన్నుపోటు పొడిచినట్టు కాదా? అని షర్మిల విమర్శించారు. అసెంబ్లీకి గైర్హాజరవడం ద్వారా వైసీపీ ఎమ్మెల్యేల అజ్ఞానం ఏంటో బయటపడిందని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసేటప్పుడు, అసెంబ్లీకి వెళ్లబోమని చెప్పి ఓట్లు అడిగారా? అని నిలదీశారు. మీకు సత్తా లేకపోతే రాజీనామా చేయండి అంటూ డిమాండ్ చేశారు.

## తెలంగాణ సీఎం వచ్చి అబద్ధాలు చెప్పాడు : మహారాష్ట్రలో కిషన్ రెడ్డి ఆగ్రహం

మొదటి పేజి తరువాయి

ప్రచారంలో పాల్గొన్న కిషన్ రెడ్డి, ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ చెప్పిన మోసాలను వెల్లడించేందుకే తాను మహారాష్ట్రకు వచ్చానన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 99 శాతం హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని మండిపడ్డారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టిందన్నారు. యువత, రైతులు, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు ఇలా అందరూ మోసపోయారన్నారు.శీ ఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జోడీ తెలంగాణ ప్రజలను ఎలా మోసం చేశారో, అదే తరహాలో మహారాష్ట్రలో కూడా ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మారాయని ఆరోపించారు. 'ఆర్ఆర్' ట్యాక్స్ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణ నుంచి తెచ్చి మిగిలిన చోట్ల ఖర్చు పెడుతున్నారన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, అప్పులు కట్టవద్దని చెప్పి... ఇప్పుడు వారిని మోసం చేశారని మండిపడ్డారు. ఒక్క ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేయలేదు... కానీ హైదరాబాద్‌లో మాత్రం మూసీ పేరుతో దశాబ్దాలుగా ఉంటున్న వారిని గెంటి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ నేతలు మహారాష్ట్రకు వచ్చి అమలు చేశామని చెప్పడం విడ్డూరమన్నారు. గ్రూప్ పరీక్షల నోటిఫికేషన్ ఇస్తామని చెప్పి జాబ్ క్యాలెండర్ విడుదల చేశారని... కానీ ఒక్క నోటిఫికేషన్ రాలేదన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు సిద్ధపడిందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ అభివృద్ధి చేసిందని నిరూపిస్తానంటే ముంబై ప్రెస్ క్లబ్ ఎదుట తాము చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. పదేళ్ల పాటు తెలంగాణను బీఆర్ఎస్ లూటీ చేస్తే... ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోందన్నారు.ద

## ఖర్గే తెలంగాణకు వచ్చి మేకల వ్యాపారం ఎంత బాగా నడుస్తుందో చూడాలి: కేటీఆర్ ఎద్దేవా

హైదరాబాద్ : ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఓసారి తెలంగాణకు వచ్చి... ఇక్కడ మేకల వ్యాపారం ఎంత బాగా నడుస్తుందో చూస్తే ఆశ్చర్యపోతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. అతిపెద్ద మేకల వ్యాపారిని అందించినందుకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యంగ్యం ప్రదర్శించారు. ఎమ్మెల్యేలను మేకలు, గొర్రెలను కొన్నట్లు కొంటున్నారని విమర్శించారు. ఇటీవల మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఖర్గే మాట్లాడుతూ... ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చేందుకు ఎమ్మెల్యేలను మేకలను కొంటున్నట్లుగా కొంటున్నారని మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. ఢిల్లీలో జాతీయ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ అతిపెద్ద మేకల కొనుగోలు మార్కెట్‌ను తెరిచిందని ఎద్దేవా చేశారు. మీ ముఖ్యమంత్రి మా (బీఆర్ఎస్) ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి మరీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుతున్నారని విమర్శించారు. తెలంగాణ మేకల మార్కెట్‌కు తాను ఖర్గేను స్వాగతిస్తున్నానన్నారు. ఇప్పటికే తమ పార్టీకి చెందిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారన్నారు. ఖర్గే గారు, దేశంలోనే అతిపెద్ద మేకల కొనుగోలు మార్కెట్ కాంగ్రెస్‌దే అన్నారు. అసలు ఆయారాం... గయారాం సంస్కృతిని ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ అని ఆరోపించారు. తమ పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో వారికి కూడా తెలియని దయనీయ పరిస్థితిలో ఉన్నారన్నారు. వారిని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో నిలబెట్టి ఫిరాయింపులపై అడగాలని ఖర్గేను డిమాండ్ చేశారు.

## మంత్రి లోకేశ్ కృషితో రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి

అమరావతి : రాష్ట్రానికి పెట్టుబడుల కోసం మంత్రి నారా లోకేశ్ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. రానున్న 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ఉద్యోగాల కల్పన సబ్ కమిటీ చైర్మన్‌గా లోకేశ్ ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నారు. అమెరికా పర్యటనకు ముందు ముంబైలో రిలయన్స్ సంస్థతో జరిపిన చర్చలు ఫలవంతం అయ్యాయి. ఆయన కృషితో రాష్ట్రంలో రూ.65 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సిద్ధమైంది. గుజరాత్ తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఏపీలో మాత్రమే ఇంత పెద్దఎత్తున పెట్టుబడులకు సిద్ధమైంది. ఏపీలో 500 అధునాతన బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతోంది. అమెరికా పర్యటనకు ముందు ముంబైలో పలువురు పారిశ్రామిక వేత్తలతో లోకేశ్ భేటీ అయ్యారు. ఆ సమయంలో రిలయన్స్ చైర్మన్ ముకేశ్ అంబానీ, రిలయన్స్ క్లీన్ ఎనర్జీకి నేతృత్వం వహిస్తున్న అనంత్ అంబానీని కూడా కలిశారు. గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఎనర్జీ రంగాలకు ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్రంలో పెట్టబడులకు సంబంధించి అనంత్ అంబానీ, లోకేశ్ మధ్య అప్పుడే ఓ అవగాహన కుదిరింది. రాష్ట్రంలో పెట్టుబడులకు పూర్తిస్థాయి రోడ్ మ్యాప్‌తో ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో అమరావతిలో ఏపీ పరిశ్రమల శాఖ, రిలయన్స్ ఇండస్ట్రీస్ మధ్య అవగాహన ఒప్పందం చేసుకోనున్నారు. లోకేశ్ కృషితో ఇప్పటికే ఏపీలో సౌర, పవన విద్యుత్ రంగంలో రూ. 40 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు టాటా పవర్ ముందుకు వచ్చింది. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ కోసం ఎటువంటి హడావుడి లేకుండా లోకేశ్ జరుపుతున్న చర్చలపై దేశవ్యాప్తంగా పరిశ్రమ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. స్టీల్ దిగ్గజం ఆదిత్య మిట్టల్‌తో ఒక్క వీడియో కాన్ఫరెన్స్‌తో రూ. 1.4 లక్షల కోట్ల పెట్టుబడిని ఖరారు చేయడం, తాజాగా రిలయన్స్ పెట్టుబడులపై ఏపీ పారిశ్రామక వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రిలయన్స్ పెట్టుబడులతో రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,50,000 మంది ఉపాధి అవశాకాలు లభించనున్నాయి. క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టబడులు పెట్టేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రయత్నిస్తోందని తెలుసుకున్న లోకేశ్ వారిని రాష్ట్రానికి రప్పించేందుకు ఒక మిషన్ మోడ్‌లో పనిచేశారు. ముంబైలో చర్చల తర్వాత కేవలం 30 రోజుల వ్యవధిలోనే పెట్టుబడులు కార్యరూపం దాల్చాయి. 'ఏపీ ప్రభుత్వ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు ఈ పెట్టుబడులే నిదర్శనం. అనేక ప్రోత్సాహకాలతో ఏపీ ప్రభుత్వం క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చింది. క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టబడులు తీసుకువచ్చి, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారు.

## ఎమ్మెల్యేలతో తన అనుభవాలు పంచుకున్న సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



ఈ ఎమ్మెల్యేల శిక్షణ తరగతులకు సీఎం చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, పార్లమెంటరీ రీసెర్చ్ స్టడీస్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తన రాజకీయ జీవితంలోని అనుభవాలను ఎమ్మెల్యేలతో పంచుకున్నారు. రాజకీయ సవాళ్లను ఎదుర్కోవడం, విలువలకు కట్టుబడి ఉండడం, ప్రజా ఉపయోగ రాజకీయాలు చేయడం వంటి అంశాలపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు రాష్ట్ర సంపదగా తయారు కావాలని అభిలషించారు. ప్రజా సమస్యల వేదికగా అసెంబ్లీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. "తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న శాసనసభ్యులందరిలో నేనే సీనియర్. ప్రతి రోజూ కొత్త విషయాలు నేర్చుకుంటాను. అసెంబ్లీ సమావేశాలను ప్రతి ఎమ్మెల్యే సీరియస్‌గా తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఇక, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ... ప్రశ్నోత్తరాలు, జీరో అవర్, స్వల్ప కాలిక చర్చలు తదితర అంశాలపై ఎమ్మెల్యేలకు అవగాహన కల్పించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రశ్నో త్తరాల్లో అవకాశం రాకపోతే... లఘు చర్చలు, జీరో అవర్ లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయత్నించడం ద్వారా నియోజకవర్గ సమస్యలకు పరిష్కారం చూపొచ్చని అన్నారు. ప్రతి ఒక్క ఎమ్మెల్యే అసెంబ్లీ నియమనిబంధనలు తెలుసుకోవాలని అయ్యన్న స్పష్టం చేశారు.

# కూటమి సర్కార్ దూకుడు

మొదటి పేజి తరువాయిం



రూ.25 కోట్లు, కళాశాల వసతి గృహాలకు మరో రూ. 117.75 కోట్లు కేటాయించింది. బీసీ భవన్, కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి రూ. 10.12 కోట్లు కేటాయించింది. అలాగే 2014-19 మధ్య చంద్రబాబు హయాంలో చేపట్టి పురోగతిలో ఉన్న 3 బీసీ భవన్‌లు, కమ్యూనిటీ భవనాల నిర్మాణాలను ఈ నిధులతో పూర్తి చేయనున్నట్లు పేర్కొంది. బీసీ స్టడీ సర్కిళ్ల పునరుద్ధరణకు రూ. 8 కోట్లు, విదేశీ విద్యాదరణ పథకానికి రూ. 36.11 కోట్లు బడ్జెన్‌ను కేటాయించారు. కాగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని గురుకులాల్లో కనీస వసతి సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత గురుకులాలకు పునరుద్ధరణ పనులు పునఃప్రారంభించేలా కార్యచరణ రూపొందిస్తున్నారు.

ఆఫీస్ ఆటోమెషిన్-కంప్యూటర్స్ అండ్ అసోసియేట్ సాఫ్ట్‌వేర్ నైపుణ్య పరీక్ష తేదీలు వెల్లడి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న ఆఫీస్ ఆటోమెషిన్-కంప్యూటర్స్ అండ్ అసోసియేట్ సాఫ్ట్‌వేర్ నైపుణ్య పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసినవారికి హాల్‌టిక్కెట్లను విడుదల చేసినట్లు ఏపీపీఎస్సీ తెలిపింది. దరసుకుఖాస్తు చేన్న వారంతా కమిషన్ అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. ఈ పరీక్ష నవంబరు 19, 20వ తేదీల్లో జరుగుతుందని వెల్లడించింది.

డిసెంబరు 29న ఎంపీహెచ్‌ఏ రాత పరీక్ష.. త్వరలో హాల్ టికెట్లు

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు నిర్వహించే 'ఎంపీహెచ్‌ఏ(ఎఫ్)' కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష డిసెంబరు 29న నిర్వహించనున్నట్లు నియామక బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది. ఈ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు త్వరలోనే జారీ చేయనున్నట్లు తెలిపింది.

## అటు కేటీఆర్, ఇటు రేవంత్.. ఢిల్లీ చేరిన తెలంగాణ రాజకీయం. అసలేం జరుగుతోంది?

మొదటి పేజి తరువాయి





ఢిల్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌పై కేటీఆర్ కంప్లైంట్ చేస్తే.. మహారాష్ట్ర ప్రచారంలో కిషన్‌రెడ్డి కాంగ్రెస్ పై కౌంటర్స్‌కి రెడీ అయ్యారు. ఇదే తరుణంలో మరోసారి సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన ఉత్కంఠ రేపుతోంది. ఇక సీఎం రేవంత్ ఢిల్లీలో ఏఐసీసీ పెద్దలతో సమావేశం కానున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలతోపాటు కేబినెట్ విస్తరణపై పార్టీ పెద్దలతో చర్చిస్తారనే టాక్ వినిపిస్తోంది. దీంతోపాటు రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపై హైకమాండ్‌కు వివరించనున్నారు. అలాగే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు, కులగణనపై పార్టీ నేతలతో సుదీర్ఘంగా చర్చించే అవకాశం ఉంది. దీంతో సీఎం ఢిల్లీ టూర్‌పై తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠత రేపుతోంది.ఇక పార్టీ పెద్దలతో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడుతారు సీఎం రేవంత్‌రెడ్డి. కేంద్రమంత్రులకు కేటీఆర్ ఫిర్యాదుపై.. ఆయనకు సీఎం కౌంటర్ ఇచ్చే అవకాశం ఉంది. అలాగే రేవంత్‌రెడ్డి ఢిల్లీ పెద్దల భేటీలో ప్రధానంగా మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల ప్రచార సరళిపై చర్చిస్తారని టాక్. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి మరోవారం రోజులు మాత్రమే ఉన్నందున కాంగ్రెస్ పార్టీ వ్యూహంపై ఈసమావేశంలో రేవంత్ రెడ్డి చర్చించనున్నారు. ఢిల్లీలో పర్యటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర వెళ్లనున్నారని తెలుస్తోంది. రెండు రోజుల పాటు ఆయన మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని పార్టీ నేతలు చెప్తున్నారు. ఇప్పటికే ముంబైలో తెలుగువారు ఉండే ప్రాంతాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. మరో మూడు, నాలుగుచోట్ల సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం ఉండే అవకాశముంది.

కేంద్ర మంత్రికి కేటీఆర్ ఫిర్యాదు..

ఇప్పటికే ఢిల్లీలో పర్యటిస్తున్న కేటీఆర్.. పలువురు కేంద్ర పెద్దలను కలిసే పనిలో ఉన్నారు. ఇప్పటికే సీఎం రేవంత్‌పై కేంద్రమంత్రి ఖట్టర్‌కు కేటీఆర్ ఫిర్యాదు చేశారు. అమృత్ పథకంలో అక్రమాలు జరిగాయంటూ కంప్లైట్ ఇచ్చారు కేటీఆర్. సీఎం రేవంత్ బావమరిది సృజన్ రెడ్డి కంపెనీకి అర్హత లేకున్నా టెండర్లు కట్టబెట్టారని.. అమృత్ 2.%ూ% ప్రాజెక్ట్‌లో తెలంగాణకు కేటాయించిన 8వేల 888 కోట్ల పనులపై విచారణ జరిపించాలని కేంద్రమంత్రిని కోరారు కేటీఆర్. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ ముఖ్యమంత్రిపై చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి ఖట్టర్‌కు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. మరి కేటీఆర్ ఫిర్యాదుపై కేంద్రమంత్రి ఏవిధంగా స్పందిస్తారో చూడాలి.

ముంబయిలో కిషన్ రెడ్డి..

మరోవైపు కేంద్రమంత్రి, టీబీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సైతం ఔట్ ఆఫ్ స్టేషన్ ఉన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం కోసం ముంబై చేరుకున్నారు కిషన్‌రెడ్డి. ఇవాళ మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు కేంద్రమంత్రి. ముంబయిలో మొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రచారం చేసిన ప్రాంతాల్లో కిషన్‌రెడ్డి కూడా ప్రచారం నిర్వహించనున్నారు. రేవంత్‌రెడ్డి చేసిన కామెంట్స్ పై కౌంటర్ ఇవ్వనున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఇప్పటికే తమ ప్రభుత్వం అమలు చేసిందంటూ రేవంత్‌రెడ్డి ప్రచారంలో చెప్పిన క్రమంలో.. సీఎం వ్యాఖ్యలను ముంబయి వేదికగా ఖండించనున్నారు కేంద్రమంత్రి మంకిషన్‌రెడ్డి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఫైయిల్ అయిందని.. ఆపార్టీ హామీలను నమ్మి తెలంగాణ ప్రజలు గోసపడుతున్నారంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఘాటైన విమర్శలు చేసే అవకాశం లేకపోలేదు. ఇలా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీబీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ .. రాష్ట్రానికి చెందిన మూడు పార్టీల ముఖ్యనేతలు ఔట్ ఆఫ్ స్టేషన్‌గా తెలంగాణ రాజకీయాలు చేయడం ఆసక్తి రేకిస్తున్నాయి.

## ముగిసిన ప్రచారం.. వయనాడ్ సహా దేశవ్యాప్తంగా ఉప ఎన్నికలకు నేడే పోలింగ్..!

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలోని 43 స్థానాలకు పోలింగ్ జరగనుంది. 683 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 1.37 కోట్ల మంది ఓటర్లు నిర్ణయిస్తారు. 950 పోలింగ్ బూత్‌లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓట్లు వేయనున్నారు. పోలింగ్ సిబ్బందిని హెలిడ్రాపింగ్ ద్వారా 194 పోలింగ్ కేంద్రాలకు తరలించారు. దీనితో పాటు, కర్ణాటకలోని 3 అసెంబ్లీ స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని బుద్ని, విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానాలు, అస్సాంలోని 5 అసెంబ్లీ స్థానాలు, రాజస్థాన్‌లోని 7 అసెంబ్లీ స్థానాలు, కేరళలోని చెలక్కర అసెంబ్లీ స్థానం, వాయనాడ్ లోక్‌సభ స్థానాలకు కూడా ఎన్నికల ప్రచారం ముగిసింది. కేరళలోని వాయనాడ్ లోక్‌సభ, చెలక్కర అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. రెండు చోట్లా నవంబర్ 13న పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాయనాడ్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఆమె ముందు ఎల్‌డీఎఫ్ సత్యన్ మొకేరిని అభ్యర్థిగా నిలబెట్టారు. నవ్య హరిదాస్‌ను బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. వాయనాడ్‌లో ఎన్నికల ప్రచారం చివరి రోజున ప్రియాంక గాంధీ సుడిగాలి పర్యటన నిర్వహించారు. 35 సంవత్సరాలుగా ప్రచారం చేస్తున్నానని, అయితే ఇది తన జీవితంలో అత్యంత సంతోషకరమైన ప్రచారమని ప్రియాంక అన్నారు. వయనాడ్‌లో ఎక్కడికి వెళ్లినా, తనకు అపారమైన ప్రేమ లభించిందని, ప్రచారమంతా ప్రజల ప్రేమ తనలో శక్తిని నింపిందన్నారు. కేరళవాసుల గొంతుకగా పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని ప్రియాంక అన్నారు. కలిసిన ప్రతి వ్యక్తి తనకు స్ఫూర్తినిచ్చారని, వాయనాడ్‌లో భారతదేశ సౌందర్యాన్ని చూశానన్నారు. మా అన్నయ్యను విడిచిపెట్టడం బాధగా ఉన్నప్పటికీ, అంకితభావంతో వాయనాడ్ ప్రజల కోసం పోరాడటానికి ఇక్కడకు వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు ప్రియాంక.

కర్ణాటకలో ఈ స్థానాల్లో పోలింగ్ :- కర్ణాటకలోని షిగ్గావ్, చన్నపట్న, సండూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రంతో అయా నియోజకవర్గాల్లో ప్రచారం ముగిసింది. షిగ్గాంలో 8 మంది, చన్నపట్నంలో 31 మంది, సండూర్‌లో 6 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. షిగ్గావ్ నుంచి మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై కుమారుడు భరత్‌ను బీజేపీ పోటీకి దింపింది. కాంగ్రెస్ అభ్యర్థి యాసిర్ అహ్మద్ ఖాన్ పఠాన్ పై భరత్ పోటీ చేస్తున్నారు. సండూర్‌లో బంగారు హనుమంత్‌ను బీజేపీ అభ్యర్థిగా నిలబెట్టింది. ఆయన కాంగ్రెస్‌కు చెందిన అన్నపూర్ణతో తలపడుతున్నారు. అదే సమయంలో ఎన్డీయే మిత్రపక్షం జేడీఎస్ చన్నపట్నం నుంచి నిఖిల్ కుమారస్వామిని బరిలోకి దింపింది. ఆయన కాంగ్రెస్ సీనియర్ నేత సీపీ యోగీశ్వర్‌తో తలపడనున్నారు.

మధ్యప్రదేశ్‌లో ముగిసిన ప్రచారం :- నవంబర్ 13న మధ్యప్రదేశ్‌లోని బుద్ని, విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. దీనికి సంబంధించిన ఎన్నికల ప్రచారాన్ని సోమవారం సాయంత్రం 6 గంటలకు నిలిపివేశారు. విదిశా మాజీ ఎంపీ రమాకాంత్ భార్గవను బుద్నీ నుంచి బీజేపీ పోటీకి దింపింది. ఆయన ముందు కాంగ్రెస్ మాజీ మంత్రి రాజ్‌కుమార్ పటేల్ ఉన్నారు. విజయ్‌పూర్‌లో బీజేపీ అభ్యర్థి రాంనివాస్ రావత్ కాంగ్రెస్ సీనియర్ నేత ముఖేష్ మల్హోత్రాతో తలపడుతున్నారు.

అస్సాంలోని 5 స్థానాలకు పోలింగ్ :- నవంబర్ 13న అస్సాంలోని 5 స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రంతో వీటిలో ప్రచారం నిలిచిపోయింది. ఉప ఎన్నికలు జరగనున్న స్థానాలు ధోలై (రిజర్వ్‌డ్), సిడ్లీ (రిజర్వ్‌డ్), బెహలి, బొంగైగావ్ మరియు సంగురి. ఈ స్థానాలకు మొత్తం 34 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ధుబ్రీ ఎంపీ రకీబుల్ హుస్సేన్ కుమారుడు తంజీల్‌ను సంగురి స్థానానికి కాంగ్రెస్ పోటీ చేసింది. ఆయన కంటే ముందు డిప్లో రంజన్ శర్మకు బీజేపీ టిక్కెట్టు ఇచ్చింది.

రాజస్థాన్‌లో 7 స్థానాలకు ఉప ఎన్నికలు

రాజస్థాన్‌లోని ఏడు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రంతో అయా నియోజకవర్గాల్లో ప్రచారం నిలిచిపోయింది. ఝుంఝును, దౌసా, ఖిన్వ్సర్, డియోలి-ఉనియారా, సాలంబెర్, చౌరాసి మరియు రామ్‌గఢ్ ఎన్నికలు జరగనున్న స్థానాలు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 126 ప్రకారం, ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత, నిశ్శబ్ద సమయంలో, అభ్యర్థులు, వారి మద్దతుదారులు ఇంటింటికీ వెళ్లి మాత్రమే, ఓటు వేయమని ఓటర్లకు విజ్ఞప్తి చేయవచ్చు.

## అంతరిక్షంలో విద్యుత్తు ఉత్పత్తి

లండన్,: సౌర విద్యుత్తు ఉత్పత్తిలో సరికొత్త ముందడుగు పడనుంది. ఇప్పటివరకు భూమిపైన సౌరఫలకలను ఏర్పాటు చేసి సూర్య కిరణాలను గ్రహించి, విద్యుత్తు ఉత్పత్తి చేసేవారు. ఇక మీదట అంతరిక్షం నుంచే విద్యుత్తును ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. ఈ దిశగా యూకేకు చెందిన స్పేస్ సోలార్ అనే అంకుర సంస్థ, ఐస్‌లాండ్ దేశానికి చెందిన విద్యుత్తు ఉత్పత్తి సంస్థ రేక్‌జావిక్ ఎనర్జీ ఒప్పందం కుదుర్చుకున్నాయి. 2030 నాటికి 30 మెగావాట్ల అంతరిక్ష ఆధారిత సౌర విద్యుత్తు కేంద్రాన్ని ప్రారంభించాలనేది ఈ ఒప్పంద లక్ష్యం. సౌర విద్యుత్తు స్వచ్ఛమైనదే, పర్యావరణహితమైనదే అయినప్పటికీ ఉత్పత్తిలో పలు సమస్యలు ఉంటాయి. వాతావరణం ప్రతికూలంగా ఉండి, మేఘాలు ఏర్పడినప్పుడు సౌర విద్యుత్తు ఉత్పత్తి కాదు. ఈ సమస్యకు పరిష్కారంగా అంతరిక్ష ఆధారిత సౌర విద్యుత్తు కేంద్రాలను నిర్మించాలనే ప్రతిపాదన 1970ల నుంచి ఉంది.

అంతరిక్షంలో సౌర విద్యుత్తు ప్యానెళ్లు..

ఇంతకాలంగా ఆచరణసాధ్యం కాదని భావిస్తున్న ఈ ప్రయత్నానికి ఇప్పుడు స్పేస్ సోలార్, రేక్‌జావిక్ ఎనర్జీ ముందడుగు వేస్తున్నాయి. భూమికి 35,786 కిలోమీటర్ల దూరంలో జియోసింక్రోనస్ కక్ష్యలో ముందుగా ఫోటోవాల్టాయిక్ సోలార్ ప్యానెళ్లను ఏర్పాటుచేస్తారు. గాలి, మేఘాలు, ధూళి వంటి ఆటంకాలు లేకుండా నేరుగా ఇవి సూర్య కిరణాలను గ్రహించి విద్యుత్తుగా మారుస్తాయి. విద్యుత్తును సూక్ష్మ తరంగాలుగా మార్చి భూమి మీదకు పంపిస్తాయి. భూమి మీద ఏర్పాటు చేసి రిసీవర్లు ఈ సూక్ష్మ తరంగాలను మళ్లీ విద్యుత్తుగా మార్చి గ్రిడ్లకు పంపిస్తాయి.ద


## ప్రజలు ఏం కోల్పోయారో చెప్పేందుకు నేను సిద్ధం.. ఏం పొందారో చెప్పేందుకు సిద్ధమా.. రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు చాలెంజ్

మొదటి పేజి తరువాయి

ప్రజలకు శాపంగా మారుతుందని తెలిపారు. అందుకే రేవంత్ చేసిన పాపం ప్రజలకు శాపం కావద్దని వేములవాడ రాజన్నకు మొక్కుకున్నానని తెలిపారు. ఆయనకు జ్ఞానోదయం చేయాలని వేడుకున్నానని చెప్పారు. పంటలకు మద్దతు ధర రాక, అకాల వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. మద్దతు ధర రాకపోవడంతో రైతులు తమ పంటను దళారులకు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పౌరసరఫరాల శాఖ మంత్రిగా గంగుల కమలాకర్ ఉన్నప్పుడు, బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి గింజ దాకా కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. వడ్లకు బోనస్ ఇచ్చామని మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికే రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టిందని.. యాసంగి పంటకు అయినా రైతుబంధు ఇచ్చేలా చూడాలని దేవుణ్ని కోరుకున్నానని అన్నారు. దేవుళ్ల మీద ఒట్లు పెట్టి మాట తప్పిన రేవంత్ రెడ్డి భయం లేదు.. భక్తి లేదన్న అనుమానం కలుగుతుందని వ్యాఖ్యానించారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అని ఎన్నికల ముందు చెప్పి.. అధికారంలోకి వచ్చాక మాట తప్పారని హరీశ్‌రావు అన్నారు. రూ.2లక్షలకు పైగా రుణం ఉన్న వాళ్లు పై డబ్బు ఎందుకు కట్టాలి.. ఆ డబ్బు చెల్లిస్తేనే రుణమాఫీ చేస్తానన్న నిబంధన ఏంటని ప్రశ్నించారు. నువ్వు చేసిన తప్పునకు రైతులకు ఎందుకు శిక్ష వేస్తున్నావని నిలదీశారు. పాక్షికంగానే రుణమాఫీ చేశారని అన్నారు. 31 రకాల కారణాలు చెప్పి సగానికి పైగా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. తక్షణమే రుణమాఫీ చేసి, దేవుడి దగ్గర చెంపలు వేసుకోవాలని సూచించారు. కేసీఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదని హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ ఉద్యమం లేదు.. ప్రత్యేక రాష్ట్రం లేదు.. నువ్వు సీఎం అయ్యేవాడికి కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ అన్న మాటల్లో తప్పేముందని నిలదీశారు. మీ పాలనలో ప్రజలకు ఏం మేలు జరిగిందని ప్రశ్నించారు. ఈ 11 నెలల పాలనలో తెలంగాణ ప్రజలు ఏం కోల్పోయారో చ్పెడానికి సిద్ధం.. ఏం పొందారో చెప్పడానికి నువ్వు సిద్ధమా అని సవాలు విసిరారు. అప్పులు, రైతుల సమస్యలు, ఆస్పత్రులు, తాగు నీరు, సాగు నీరు, కరెంటు, విద్య, వైద్యం.. ఇలా అన్ని అంశాల్లో చర్చ చేసేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 36 మంది గురుకుల విద్యార్థులు చనిపోయారని హరీశ్‌రావు తెలిపారు. కొవిడ్ సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని.. కానీ మీ పాలనలో ఇప్పటికీ రైతుబంధు పడటం లేదని అన్నారు. పోలీసులే తమ పోలీసులు కొట్టేలా చేశావని పేర్కొన్నారు. నేతన్నలు ఆత్మహత్యల పాలు చేస్తున్నావని.. అశోక్ నగర్ లో నిరుద్యోగ యువతను వీపులు పగిలేలా కొట్టారని.. దళిత బంధు కోల్పోయారని.. రైతుబంధు కోల్పోయారని.. గొర్రెలు కోల్పోయారని.. చేప పిల్లలు కోల్పోయారని.. ఉద్యోగాలు కోల్పోయారని.. ప్రభుత్వ ఉద్యోగులు డీఏ కోల్పోయారని.. శాంతిభద్రతలు కోల్పోయారని.. జర్నలిస్టులు ప్రశ్నించే హక్కు కోల్పోయారని.. తెలంగాణ ప్రజలు ప్రశాంతతను కోల్పోయారని అన్నారు. మొత్తంగా తెలంగాణ నెంబర్ 1 స్థానం కోల్పోయిందని తెలిపారు. కేసీఆర్ పాలనలో తెలంగాన నంబర్ వన్ ఉంటే.. రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్డు మీదకు వచ్చారని హరీశ్‌రావు అన్నారు. ఇప్పటికైనా పగ, ప్రతీకారం మాని సీనియర్లను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. తెలంగాణ కోసం పోరాడింది బీఆర్ఎస్ పార్టీ అని.. కేసీఆర్ పదేళ్ల అభివృద్ధి చేస్తే.. రేవంత్ ఏడాది కాకముందే రాష్ట్రాన్ని పదేళ్ల వెనక్కి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం మీద, పరిపాలన మీద దృష్టి పెట్టాలని సూచించారు. ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేయాలని.. రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాల్లో వేయాలని డిమాండ్ చేశారు.ద

## పపంచానికి పెను సవాల్‌గా వాతావరణ మార్పులు.. 'బాకూ'లో మొదలైన కాప్-29

మొదటి పేజి తరువాయి




ఐరాస చీఫ్ గుటెరస్, ప్రపంచ వాతావరణ సంస్థ చీఫ్ సెలెస్టీ సాలో మాట్లాడుతూ, పర్యావరణ మార్పులపై ఆందోళన వ్యక్తం చేశారు. పారిస్ ఒప్పంద లక్ష్యాలను అందుకునేందుకు ప్రపంచ దేశాలు వీలైనంత తొందరగా కదలాలని, లక్ష్యాలను విడిచిపెట్టవద్దని సెలెస్టీ సాలో ప్రపంచ దేశాలను కోరారు. నవంబర్ 11 నుంచి 22 వరకు జరగనున్న 'కాప్' సదస్సుకు వివిధ దేశాల నాయకులు, పర్యావరణ నిపుణులు హాజరవుతున్నారు. పారిస్ వాతావరణ ఒప్పందం అమలు, కాలుష్య నియంత్రణ కోసం వర్ధమాన దేశాలకు ఆర్థిక సాయం వంటి కీలక అంశాలు చర్చకు రానున్నాయి. సదస్సును ప్రారంభిస్తూ సాలో కీలక వ్యాఖ్యలు చేశారు. మంచు కరిగి, సముద్ర మట్టాలు పెరుగుతున్నాయని, అనూహ్యమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్నాయని, దీంతో ప్రపంచవ్యాప్తంగా సమాజం, ఆర్థికరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

# 108 మంది మహిళలతో భగవద్గీత పారాయణం

**జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త కొండబాబు**



కాకినాడ జిల్లా, జగ్గంపేట , జనం రిపోర్టర్,నవంబర్ 12: పవిత్ర కార్తీక మాసం ఏకాదశి పురస్కరించుకుని జగ్గంపేట శ్రీ రుక్మిణి సమేత రాజగోపాల స్వామి ఆలయంలో యతి రాజమండలి గోస్ట్ జగ్గంపేట శాఖ ఆధ్వర్యంలో 108 మంది మహిళలు భగవద్గీత పారాయణం నిర్వహించారు. ముందుగా జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) మాధురి రత్న ఆండాలు దంపతులచే జ్యోతి ప్రజ్వాలన చేసి గీతా పారాయణం ప్రారంభించారు. ఉదయం నుండి భక్తులు ఆలయానికి పోటెత్తి దీపారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని ఏకాదశి పర్వదినం సందర్భంగా 108 మంది మహిళల చే భగవద్గీత పారాయణం నిర్వహించామని అన్నారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, మానేపల్లి బంగార్రాజు, కొత్త నాగ పండు, ముమ్మిడివరపు సురేష్, బండా రంగ, కొత్త చంద్రిక, బొండా సుభద్ర, మానేపల్లి స్వాతి, ధారా లక్ష్మి, అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# ఎంపీ అంబికా తో టిడిపి నేత ఆకుల బాబు



నార్పల **/నవంబర్ 12(జనం రిపోర్టర్):** అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తో నార్పల మండల టిడిపి నాయకులు ఆకుల బాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను అంబికా లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సహకారం అందిస్తానని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.,విద్యుత్తు ఎస్.ఈ తో ఆకుల బాబు,అనంతపురం విద్యుత్ శాఖ ఎస్. ఈ సంపత్ కుమార్ తో నార్పల మండల టిడిపి నాయకులు ఆకుల బాబు మంగళవారం రోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రైతాంగానికి విద్యుత్ శాఖ మెరుగైన సేవలు అందించాలని కోరారు. గృహాలకు నాణ్యమైన విద్యుత్తు ఇవ్వాలని, కొత్త లైన్లు పరిష్కరించాలని కోరారు. ఎందుకు విద్యుత్ ఎస్సీ సానుకూలంగా స్పందించారు.


# ప్రణాళికాయుతంగ కల్వర్ట్ పనులు పూర్తి చెయ్యాలి..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 12, (జనం రిపోర్టర్): శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా యుద్ధప్రతిపాదకన చేపడుతున్న బాక్స్ కల్వర్ట్ వరద నీటి కాల్వ నిర్మాణం పనులలో భాగంగా జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు ఈఈ దుర్గా ప్రసాద్, డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్ లతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. కల్వర్ట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్. మాట్లాడుతూ. లింగంపల్లి అండర్ బ్రిడ్జి వరద నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత వాహనదారులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ, బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి ముంపు సమస్య పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, సురేష్ రాథోడ్, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

## నేడు వేంకటేశ్వర స్వామి ఆలయంలో

# ప్రత్యేక పూజలు అన్నసమారాధన



రాజవొమ్మంగి, నవంబర్ 12 జనం రిపోర్టర్: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం పురస్కరించుకుని బుధవారం క్షీరాబ్ది ద్వాదశి నేపథ్యంలో ఉదయం నుండి స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయం వద్ద ఉదయం 11 గం.ల నుంచి అన్నసమారాధన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులందరూ వచ్చి శివకేశవులను దర్శించుకొని అన్న ప్రసాదములు స్వీకరించి వెళ్ళవలసినదిగా కమిటీ సభ్యులు కోరారు

# అమీనాబాద్ లో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం



రాజవొమ్మంగి, నవంబర్ 12 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 67 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో వైద్యాధికారులు మాట్లాడుతూ చలికాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది లక్ష్మణరావు,గోవింద రాజులు,పెద్దిరాజు, మహేశ్వరి,వరలక్ష్మీ,104డిఇఓ శ్రీనివాస్,పైలెట్ శివ కనకరాజు అంగన్వాడీలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు

# తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన కిర్లంపూడి జనసైనికులు



కాకినాడ జిల్లా, జగ్గంపేట, జనం రిపోర్టర్,నవంబర్ 12: నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు . ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ హాజరై స్వయంగా భోజనాలు వడ్డించడం జరిగింది. ఈరోజు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 600 మందికి భోజనాలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో సూరపురెడ్డి నరేష్, రాజనాల శ్రీను, మాదారపు వీరబాబు, గంధం శ్రీనివాస్,దొడ్డా శ్రీను, మొగిలి గంగాధర్,కాయల మణికంఠ, పాలెం బాబీ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఎంఈఓ శ్రీనివాస్ కు మండల ట్రస్మా నాయకుల ఘన సన్మానం



చొప్పదండి, జనం రిపోర్టర్, నవంబర్ 12: చొప్పదండి మండల కేంద్రంలోని, ఎం ఆర్ సి భవనం లో, మంగళవారం చొప్పదండి మండల విద్యాధికారిగా బాధ్యతలు తీసుకున్న,దీక్షితులు శ్రీనివాసు ను చొప్పదండి మండల ట్రస్మా మండల శాఖ, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి,శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్మా మండలఅధ్యక్షులు గుర్రం ఆనంద రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తమ్మడి కనకరాజు, కోశాధికారి కూనమల్ల దేవానంద్, నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి, కడారి రవికుమార్, శ్రీనివాస్, కుమార్ పాల్గొన్నారు.

# కాట్రావులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళల చట్టాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించిన పోలీసులు



కాకినాడ జిల్లా , జగ్గంపేట, జనం రిపోర్టర్, నవంబర్ 12: జగ్గంపేట మండలం కాట్రావులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం మహిళా చట్టాలు, హక్కులు, బాల బాలికల రక్షణ పట్ల జగ్గంపేట ఎస్సై టి రఘునాథరావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దాపురం ఎస్డిపి శ్రీహరి రాజు, జగ్గంపేట సీఐ %=ఖ% హాజరయ్యారు.. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీహరి రాజు మాట్లాడుతూ మహిళల చట్టాల పట్ల విద్యార్థినిలకు వివరించారు. ఎవరైనా ఆకతాయిలు మహిళలు, చిన్నారుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పని సరి అని హెచ్చరించారు. అటువంటి విధంగా ఎవరైనా మీతో అసభ్యకరంగా ప్రవర్తించినట్లయితే తక్షణం పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై మహిళా పోలీస్ సిబ్బంది ద్వారా వివరించారు.అదేవిధంగా సోషల్ మీడియాలో అశ్లీల, అసత్య పోస్టులను పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డిజిటల్ అరెస్టులకు అనేవి లేవని అటువంటి విధంగా ఎవరైనా మిమ్మల్ని బ్లాక్ మెయిల్ చేస్తే మోసపోవద్దని అవగాహన కల్పించారు. ఫేక్ అకౌంట్ ద్వారా సోషల్ మీడియాలో చట్ట వ్యతిరేక పోస్టులను పెట్టిన, ఫార్వర్డ్ చేసిన చర్యలు తప్పవన్నారు. విద్యార్థిని విద్యార్థులు పాఠశాలకు వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు రోడ్డుకి ప్రక్కగుండా నడుస్తూ జాగ్రత్తలు పాటించాలన్నారు. అదేవిధంగా ప్రేమ పేరుతో వంచన చేసే నయవంచకుల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.. అటువంటి వారి పట్ల అప్రమత్తంగా వ్యవహరించి, లవ్ ట్రాప్ జోలికి పోకుండా శ్రద్ధగా చదువుకోవాలన్నారు..తోటి విద్యార్థుల పట్ల ర్యాగింగ్ కు పాల్పడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఇన్చార్జి హెచ్ఎం గోపాలకృష్ణ, పిడి శ్రీనివాసరావు, మహిళా పోలీసులు, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు...

# విజయవంతమైన మెగా ఉచిత వైద్య శిబిరం



అమరచింత వనపర్తి జిల్లా నవంబర్ 12 జనం రిపోర్టర్: స్మార్ట్ డాక్స్ బిజినెస్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో అమరచింత మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఉదయం 11:00 నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనట్లు స్మార్ట్ డాక్స్ బిజినెస్ సొల్యూషన్ నిర్వాహకులు తెలిపారు. జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడు ప్రారంభించారు. సంబంధించిన అనుభవజ్ఞులైన వైద్యులచే ఈ వైద్య శిబిరం నిర్వహించారు. వనపర్తి, ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జనరల్ సర్జన్, కంటి వైద్య పరీక్షలు, చిన్నపిల్లల డాక్టర్లు, దంత వైద్య నిపుణులు, ఆర్థోపెడిక్ సంబంధించిన డాక్టర్లు, జనరల్ మెడిసిన్ బిపి, షుగర్ కు సంబంధించిన వైద్యులు పరీక్షలు రోగులకు పరీక్షలు నిర్వహించారు. సి ఏ ఎస్ జనరల్ మెడిసిన్ సంక్రిత్, జనరల్ సర్జన్ వంశీ కిరణ్, పీడియాట్రిక్ ఫిజీషియన్ అనిల్, ఆప్తమాలిక్ సర్జన్ ఉపేంద్ర కుమార్, హరి నారాయణ ఈ ఎన్ టి, ఆర్థోపెటిక్ సర్జన్ సంక్రిత్, దంత వైద్య నిపుణులు కల్పన ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 100 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నాగభూషణం గౌడ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు కలాం పాషా, జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం కృష్ణవేణి, తిప్పడం పల్లి పిహెచ్సి వైద్యులు డాక్టర్ నిసార్, హెడ్ నర్స్ సునీత, స్మార్ట్ డాక్స్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ సిబ్బంది శృతి హ్యూమన్ రిసోర్స్, ఐటి అడ్మినిస్ట్రేషన్, ఆనంద్ హెచ్ ఆర్ హెడ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ స్పెషలిస్ట్ కృష్ణా శ్రీకాంత్ పాల్గొన్నారు.

# రైతు కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

**అంతర్గ మండలంలో పలు వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.....**



రామగుండం **/నవంబర్ 12(జనం రిపోర్టర్):** రైతుల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు.అంతర్గం మండలం వీసంపేట్ ,పొట్యల ,సోమనపల్లి,మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ప్రారంభించారు. ఈసందర్భంగా గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని, రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు. దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిల్లర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010, 64, 118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సమాఖ్య సంఘం నిర్వాహులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చందోలు పోలీస్ స్టేషన్ పరిశీలించిన డిఎస్పీ



పీవీ పాలెం **/నవంబర్ 12(జనం రిపోర్టర్):** బాపట్ల డిఎస్పీ జి.రామాంజ నేయులు మంగళవారం చందోలు పోలీస్ స్టేషన్ పరిశీలించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ లో రికార్డులు తనిఖి చేశారు.క్లిష్ట తరమైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.కేసుల పురోగతి,పరిష్కార మార్గాలను సిబ్బందికి సూచించారు.ఆయనతో పాటు బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ అన్నారు.చందోలు పోలీసు పని తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై స్వామి శ్రీనివాస్,సిబ్బంది పాల్గొన్నారు

# బీచ్ రోడ్ అభివృద్ధికి చర్యలు



రేపల్లె **/నవంబర్ 12(జనం రిపోర్టర్):** కార్తీక మాసం లో సముద్ర స్థానంకు వెళ్లే భక్తుల ఎటువంటి ఇబ్బందులు కలుగ కూడా వుండేదుకు రహదారి అభివృద్ధి పనులు చేపట్టటం జరిగిందని రాష్ట్ర మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు బుధవారం నియోజక వర్గంలోని దిండిపంచాయతి శివారు పరిసవారి పాలెంలో రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మే రకు కార్తీకమాసం సందర్భంగా సముద్ర స్నానానికి వెళ్లే ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిజాంపట్నం మండలం దిండి పంచాయతీ పరిశవారిపాలెం నుంచి బీచ్ కి వెళ్లే రహదారి కి మరమ్మత్తులు చేపిస్తున్న మని అనగాని శివప్రసాద్ అన్నారు. ఇది కేవలం ప్రజల ప్రభుత్వం అన్నారు

# వ్యక్తిని ఢీ కొట్టిన ప్రయివేట్ ట్రావెల్ బస్సు

## కనిగిరి వైద్యశాలకు తరలించే సమయానికే వ్యక్తి మృతి

## వ్యక్తి ఎవరనేది తెలియాల్సిఉంది

## కేసు నమోదు చేసిన పోలీసులు



(కనిగిరి నవంబర్, 12 జనంరిపోర్టర్ ): సోమవారం తెల్లవారుజామున షుమారు 00.50 గంటలకు %చీన% 565 పై కనిగిరి మండలం నారపురెడ్డి పల్లి గ్రామం, శ్రీ వీరబ్రహ్మం దేవాలయం దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గుర్తుతెలియని పాదచారుడు మరణించినాడు. ఇతని వయస్సు సుమారు 40 నుండి 45 సంవత్సరాల, వయసు ఉండవచ్చునని తెలియచున్నది. %ఖ% సమయంలో ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా, అదే సమయంలో జగన్ బస్సు ట్రావెల్ డ్రైవర్ పి. ప్రతాప్, బస్సు నెం.%ూా 39ఖ% 5504 రాయచోటి నుండి విజయవాడకు వెళు న్న బస్సు గుర్తుతెలియని పాదచారులను అతివేగంతో ఢీకొట్టడంతో తలకు రక్తపు గాయమైంది. కనిగిరిలోని ప్రభుత్వ వైద్యాశాలకు తరలించగా డ్యూటీ డాక్టర్ మృతి చెందినట్లు నిర్ధారంచడాని సిఐ ఖాజావలి, ఎస్ఐ శ్రీరామ్ లు తెలిపారు.కనుక మరణించిన గుర్తుతెలియని పాదచారుడు ఎవరి కేనా తెలిస్తే, ఈ కింది నెంబర్ల అధికారులకు తెలియపరచంగలరని కోరడమైనది. సెల్ నెంబర్ సిఐ 9121102210, ఎస్ఐ 9121102209

# ఎన్టిపిసి విద్యుత్ సంస్థ 50 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా,కాంట్రాక్ట్ కార్మికులకు గిఫ్ట్స్,స్వీట్స్ పంపిణీ చేయాలి....

**సిఐటియు ఆధ్వర్యంలో ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కు మెమోరాండం అందజేత.....**

రామగుండం **/నవంబర్ 12(జనం రిపోర్టర్):** రామగుండం ఎన్టిపిసి విద్యుత్ సంస్థ 50 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా, అందులో భాగస్వామ్యులైన కాంట్రాక్ట్ కార్మికులకు గుర్తింపుగా గిఫ్ట్స్ , స్వీట్స్ పంపిణీ చేయాలని సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కు మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్టిపిసిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్ మాట్లాడుతూ... రామగుండం ఎన్టిపిసిలో 3500 మంది కాంట్రాక్టు కార్మికులు విద్యుత్తు ఉత్పత్తిలో భాగస్వాములై, దేశంలోనే ఎన్టిపిసి అగ్రగామి సంస్థగా గుర్తింపు పొందడంలో తమ వంతు పాత్ర పోషించి, సంస్థకు ఎన్నో అవార్డులు, రివార్డులు తీసుకురాగలిగారని, కాంట్రాక్టు కార్మికులు ఈ సంస్థను పురోగతి వైపు తీసుకు వెళ్ళడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఎన్టిపిసి విద్యుత్ సంస్థ 50 సంవత్సరాల సంబరాలు, రేసింగ్ డే జరుపుకుంటున్న సందర్భంగా కాంట్రాక్టు కార్మికులకు గిఫ్ట్స్ , స్వీట్స్ పంపిణీ చేయాలని యూనియన్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. యూనియన్ అధ్యక్షుడు గిట్ల. లక్ష్మారెడ్డి, దండ. రాఘవరెడ్డి, కాదశి. మల్లేష్, ఎండి. యాకూబ్, కే. రాజకుమార్ పాల్గొన్నారు.

# నేడు వైసీపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

రేపల్లె **/నవంబర్ 12(జనం రిపోర్టర్):** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని ఎంసీఏ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు కార్యకర్తల నాయకులు విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ఈవూరు గణేష్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎన్నికల అనంతరం మొట్టమొదటిసారిగా నియోజకవర్గ స్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తలతో పార్టీకి సంబంధించిన పలు అంశాలపై చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో పలు అంశాలతో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం




రేపల్లె **/నవంబర్ 12(జనం రిపోర్టర్):** పోరాటాలతోనే కార్మికుల సమస్యలను పరిష్కరించవచ్చని ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఎ ఐ టి యు సి కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశం సిరంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భగా నాగాంజనేయులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాడాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ శ్రమ దోపిడికి గురిచేస్తున్నాయని ఆరోపించారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను, చట్టాలను అమలు చేయాల్సిన పాలక ప్రభుత్వాలు వాటిని రద్దు చేస్తూ కార్మికులను బానిసలుగా చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దశలవారి ఆందోళన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. సిపిఐ రేపల్లె ఏరియా సమితి కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నివేశన స్థలాల కోసం ఈ నెల 18న సచివాలయాల వద్ద నిర్వహించ తలపెట్టిన ఆందోళన కార్యక్రమాలలో పేదలు, ప్రజలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చొక్కాకుల శివశంకర్, నాగరాజు, వేణు, రామకృష్ణ, అనురాధ, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# గణిత బోధనపై ఒక్కరోజు శిక్షణ.



పొన్నూరు నవంబర్ 12. జనం రిపోర్టర్: పొన్నూరు ఎంఈఓ కార్యాలయంలోమంగళవారం గణిత బోధన మెరుగుపరుచుకునేందుకు ఉపాధ్యాయులు,సిఆర్పి లకు శిక్షణా కార్యక్రమం జరిగింది. స్టేట్ లెవెల్ కోఆర్డినేటర్ టి. వీరయ్య పాల్గొని టీచ్,టిపిడి మ్యాథ్స్ ఫేస్ గ్రాఫ్ డిస్టెన్స్ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఉపాధ్యాయులు యాప్ లో ఎదుర్కొంటున్న సమస్యలు,కోర్సు ద్వారా ఉపయోగాలు,సమస్యలపై చర్చించి తగు శిక్షణ అందించి సూచన సలహాలు తీసుకున్నారు. ఎంఈఓ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు: అయూబ్ ఖాన్



అమరచింత వనపర్తి జిల్లా నవంబర్ 12 జనం రిపోర్టర్: రైతులు ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద తమ ధాన్యాన్ని విక్రయించాలని దళారులను నమ్మి మోసపోవద్దని వనపర్తి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్ అన్నారు. మంగళవారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీకృష్ణ నగరంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన మండల ఏవో అరవింద్ తో కలిసి ప్రారంభించారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశం ప్రకారం పట్టణంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం సన్న రకాలకు (వడ్లకు) రూ,2320 తో పాటు 500 రూపాయల బోనస్ కలిపి 2820 రైతులకు చెల్లిస్తామని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు వరి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. తేమ తాలు ఉన్న వరి ధాన్యాన్ని కొంటామని ఆయన అన్నారు. రైతులు విక్రయించిన ధాన్యానికి వెంటనే వారి ఖాతాలో డబ్బు జమ చేస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శివకుమార్, పిఏసిఎస్ సిబ్బంది మాసన్న,సింగిల్ విండో డైరెక్టర్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, ఏకే వెంకటేశ్వర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పోసిరి గారి విష్ణు, మాజీ ఎంపిటిసి తిరుమలేష్, ఎస్సీ సెల్ నాయకులు ప్రకాశం, కాంగ్రెస్ నాయకులు పెద్ద బుచ్చిరెడ్డి తౌపిక్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయంతో కూడిన ఆర్థికా భివృద్ధి మన లక్ష్యం కావాలి:- ఎంపీడీవో




బాపట్ల /**నవంబర్ 12(జనం రిపోర్టర్):** గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక 2025-26 తయారీ ప్రక్రియల గురించి మంగళవారం బాపట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శులకు ,డిజిటల్ అసిస్టెంట్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న బాపట్ల ఎంపీడీవో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నిధులతోపాటు అందుబాటులో ఉండే వనరులతో ప్రజల అవసరాలను ప్రాధాన్యతా క్రమంలో తీర్చేందుకు గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని చెప్పారు. ప్రజలకు ఆర్థిక అభివృద్ధి తో పాటు సామాజిక న్యాయం కూడా దక్కేవిదంగా ప్రణాళికలకు రూపకల్పన చేయాలని తద్వారా పేదరికం లేని , ఆరోగ్యవంతమైన పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపిడిఓ బాబు రావు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవో పీ ఆర్ అండ్ ఆర్ డి పులి శరత్ బాబు, ఎంఇఓ నిరంజన్ , ఇ. టి. సి ప్రతినిధి గంగవరపు కెజియా, డి పిఆర్సి ఏ.పీ. డి జె. శ్రీనివాస్ పరిపాలన అధికారి కె.లావణ్య,రిసోర్స్ పర్సన్స్ జున్ను మరియమ్మ ,షేక్ కరిముల్లా ,పవన్ కుమార్, జ్యోతి వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు.


## జోనల్ కమిషనర్ ను కలిసిన కార్పొరేటర్,



పటాన్చెరు నియోజకవర్గం **/నవంబర్ 12(జనం రిపోర్టర్):** జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని కలిసిన పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్. డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నూతన సిసి రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు కోరిన కార్పొరేటర్. పటాన్చెరు డివిజన్ పరిధిలోని శాంతి నగర్, బండ్లగూడ, బాలాజీ నగర్, ఆల్విన్ కాలనీలలో రోడ్లు వర్షానికి దెబ్బతిని పూర్తిగా పాడయ్యాయని దీనివల్ల స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఆ కాలనీలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణం అత్యంత అవసరం ఉందని, అందుకొరకు 1కోటి 20లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరుతూ పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఈ రోజు జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి, నిధుల మంజూరు కోరుతూ వినతి పత్రం అందజేశారు.

## ప్రారంభమైన దారూర్ మెథడిస్ట్ జాతర

జాతరను పర్యవేక్షించిన కోట్ పల్లి నాయకులు



కోట్ పల్లి జనం రిపోర్టర్ (నవంబర్ 12): వికారాబాద్ జిల్లా స్టేషన్ దారుర్ సమీపంలో ప్రతి సంవత్సరం మెథటిస్ట్ జాతర ఉత్సవాలు జరుపుతారు అందులో భాగంగానే 12 నుండి 17 వరకు ఆరు రోజులపాటు కొనసాగే జాతర మంగళవారం ప్రారంభమైంది. ఈ జాతర ఉత్సవాలను డి ఎస్ సమృద్ధి పాస్టర్ తో కలిసి కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, కోట్ పల్లి మాజీ మత్స్యశాఖ అధ్యక్షులు బందయ్య, నర్సింలు, తదితరులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అంజయ్య, బందెయ్యలు మాట్లాడుతూ... ఆరు రోజులపాటు జరిగే జాతరకు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు, అభిమానులు వస్తుంటారని వచ్చిన భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు.

## తెలంగాణాలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్లు దామాషాపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (జనం రిపోర్టర్): వికారాబాద్ జిల్లాలోని బి.సి.కుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు, బి.సి.కుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఇతర కుల సంఘాలు, ప్రజా ప్రతినిధుల నుండి, పార్టీల నుండి మరియు ప్రజలనుండి సమర్పణలు, అభ్యర్ధనలు, సలహాలు మరియు ఆక్షేపనలను నవంబర్ 13న ఉదయం 10.30 గంటలకు రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయము (కలెక్టరేట్)లో డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ భుసాని వెంకటేశ్వరరావు, బి.సైదులు ప్రజా అభిప్రాయసేకరణ జరపనున్నారని ఆయన తెలిపారు. ఆయా కులాల స్థితిగతుల పై డేడికేటేడ్ కమిషన్ కు వ్యక్తులు, నమోదిత మరియు నమోదుకాని అసోసియేషన్ల నుండి వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటిరియల్ మరియు సాక్షాలను వారి సంబదిత విషయాలను పేర్కొంటూ స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాశాను పేర్కొనే విషయంలో సమర్పణలు, అబ్యర్ధనలు, సలహాలు మరియు అక్షేపనలను డేడికేటేడ్ కమిషన్ ముందు హాజరై తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

# విజ్ఞాన్స్‌లో స్పైరులినా ల్యాబ్ ప్రారంభం



పొన్నూరు నవంబర్ 12. జనం రిపోర్టర్: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ ఆధ్వర్యంలో స్పైరులినా ల్యాబ్‌ను మంగళవారం ఘనంగా ప్రారంభించామని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి న్యూఢిల్లీలోని ఐసీఏఆర్%-%ఐఏఆర్ఐ ప్రిన్సిపల్ సైంటిస్ట్ ప్రొఫెసర్ ఓఎన్ తివారి, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య హాజరై ల్యాబ్‌ను ప్రారంభించి బ్రౌచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ స్పైరులినాను పౌడర్, క్యాప్సూల్స్, టాబ్లెట్స్ వంటి వివిధ రూపాల్లో ప్రాసెసింగ్ చేసి వినియోగదారులకు అందించడం, స్పైరులినాను ప్రోటీన్ బార్, ఎడబుల్ స్నాక్స్ వంటి ఉత్పత్తులుగా కూడా మార్చవచ్చునని పేర్కొన్నారు. స్పైరులినాకు అంతర్జాతీయ మార్కెట్‌లో




విపరీతమైన డిమాండ్ ఉందని, దీనిని ఎగుమతి చేసి విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించి దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు చేయవచ్చునన్నారు. ప్రస్తుత రోజుల్లో ఆరోగ్యకరమైన ఆహారాల డిమాండ్ పెరుగుతోందని, స్పైరులినా పౌష్టికాహార గుణాలు కలిగి ఉండటంతో ఇది మార్కెట్లో సులభంగా ఆమోదం పొందుతుందన్నారు. సూపర్‌ఫుడ్‌గా పిలువబడే స్పైరులినాలో ప్రోటీన్లు అధికంగా ఉండి 60%-%70% గణనీయమైన పోషక విలువలను అందిస్తుందన్నారు. ఒక గ్రాము స్పైరులినా పోషక పరంగా 300 గ్రాముల పండ్లు, కూరగాయలు లేదా మాంసానికి సమానమని తెలియజేసారు. ఫార్మాస్యూటికల్స్‌లో విలువైన ఫైకోబిలిప్రోటీన్‌ల విలువ గ్రాముకు రూ.3 లక్షల వరకు ఉంటుందని వెల్లడించారు. స్పైరులినా అత్యంత పోషక ఆహారంగా ప్రసిద్ధి చెంది ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు (మాగ్నీషియం, ఐరన్, కాల్షియం) పుష్కలంగా ఉంటాయన్నారు. దీని వృద్ధితో శారీరక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. స్పైరులినా సాగు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఇది స్వల్ప పెట్టుబడితో, చిన్న స్థాయిలో కూడా మొదలుపెట్టవచ్చునని తెలియజేసారు. స్పైరులినా పర్యావరణానికి హానికరం కాని పద్ధతిలో పండించవచ్చునని, స్వల్ప నీటితోనూ, తక్కువ భూమి అవసరంతోనూ పెంచుకోవచ్చన్నారు. దీని పెంపకం వలన మలినాల కారణంగా కలిగే పర్యావరణ ప్రభావాలు తక్కువగా ఉంటాయన్నారు. స్పైరులినా లోని పోషకాలు అతి తక్కువ సమయంలోనే శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తాయన్నారు. ఇది పోషకాహార లోపాన్ని అధిగమించడానికి సహాయపడు తుందన్నారు. ముఖ్యంగా పిల్లల ఆరోగ్యం మెరుగుపరచడంలో దీనికి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అంతేకాకుండా ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన డీకంపోజర్ ద్వారా ఒక టన్ను బయోవేస్ట్‌ను కంపోస్ట్‌గా మార్చవచ్చునన్నారు. ఈ ల్యాబ్‌ను " వేస్ట్ టు వెల్త్" అనే లక్ష్యంతో ప్రారంభించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదలాం చేయడానికి కంకణం కట్టుకున్న కేటీఆర్..!!

**బిఆర్ఎస్ పార్టీ చిల్లర రాజకీయాలు చేస్తుంది..!!**

**కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓరవలేకనే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుంది..!!**

**ప్రతిపక్ష నేతలుగా ఉండి ప్రజలకు నచ్చ చెప్పేది పోయి రెచ్చగొడుతున్న బి ఆర్ఎస్ నాయకులు..!!**

**ప్రభుత్వం వచ్చిన 11 నెలలోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది..!!**

**ఆర్కతల మాజీ సర్పంచ్ వడ్డె రాములు ఘాటుగా విమర్శించారు..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ నవంబర్ 12 (జనం రిపోర్టర్): దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రజాభిప్రాయ సేకరణ కోసం లగచర్ల గ్రామానికి వెళ్లడంతో అక్కడ త్రీ వర ఉధృత నెలకొంది. ప్రతిపక్ష నేత అయినటువంటి వ్యక్తి కలెక్టర్ పై అధికారులపై దాడి చేయించడం ఎంతవరకు కరెక్ట్ అని వారు పేర్కొన్నారు కొడంగల్ లో రేవంత్ రెడ్డి అంటే ప్రజలకు ఎనలేని అభిమానం దీని ఉద్దేశించి కొడంగల్ను తీర్చిదిద్దేనట్లుగా ఎన్నో కార్యక్రమాలు తీసుకొచ్చి అభివృద్ధి పరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలకు ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు పిచ్చి ఆలోచనలతో ప్రజలను రెచ్చగొట్టే విధంగా చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు మీరు ఎలాంటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడిన ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని అదేవిధంగా జిల్లా కలెక్టర్పై దాడి చేయించే చిల్లర రాజకీయాలు చేసి ఏమి సాధిస్తారని మాజీ సర్పంచ్ వడ్డె రాములు విమర్శించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ అధికారులపై దాడి చేయడం టిఆర్ఎస్ పార్టీ కుట్ర ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా ప్రభుత్వ అధికారులు న్యాయం చేసి తెలంగాణలో అభివృద్ధి పథంలో కాంగ్రెస్ ప్రభుత్వం



చేస్తున్న సంక్షేమాలను ఓర్వలేకనే ఇలాంటి దుచ్చెర్ల పాల్పడుతున్నారని పేర్కొన్నారు. లగచర్ల లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కడా చైర్మన్ పై అధికారులపై దౌర్జన్యంగా వ్యవహరించిన తీరును ఖండించారు ఈ దాడి వెనుక విఆర్ఎస్ పార్టీ నేతల కుట్ర ఉందని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి పేరును బద్ధం చేసేందుకే కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులు చేసిన కుట్రలో భాగంగా జరిగిందని ఆరోపించారు. బి ఆర్ ఎస్ గుండాలగా మారి అధికారులపై దాడి చేయడం ఎంతవరకు న్యాయమని ఆయన ధ్వజమెత్తారు ఇలాంటి విచ్చర్లకు పాల్పడితే కఠినమైన శిక్షలు వేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి ఆలోచనలు లేకుండా చేస్తుందని పేర్కొన్నారు . సోమవారం జరిగినటువంటి దాడికి బాధ్యులను వెంటనే శిక్షించి కఠిన శిక్ష వేయాలని ఆయన పేర్కొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమాల వారధి రాష్ట్ర బడ్జెట్

ప్రజల పూర్తి ఆమోదయోగ్యంగా బడ్జెట్

**సాక్షి రాతలపై నిప్పులు చెరిగిన : ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



కాకినాడ జిల్లా, జగ్గంపేట, జనం రిపోర్టర్,నవంబర్ 12: అభివృద్ధి,సంక్షేమాలకు వారధిగా రాష్ట్ర బడ్జెట్ ఉందని టిటిడి బోర్డు మెంబర్ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.తెలుగుదేశం,జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి సారిగా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జగ్గంపేటలో విలేకరుల సమావేశంలో నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు,అలాగే అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజల ఆమోదయోగ్యంగా ఉందని పెట్టుబడులు ఆకర్షించేందుకు ఈ బడ్జెట్ ఉపయోగపడుతుందని చెప్పారు.గత జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిందని,వైసీపీ ప్రభుత్వ చేతగాని పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు.గత ప్రభుత్వ వైఫల్యాలతో అస్తవ్యస్తమైన వ్యవస్థలను గాడిలో పెడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే బాధ్యతా యుతంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. సాక్షి పేపర్లో వచ్చిన బడ్జెట్ విశ్లేషణ పై ఎమ్మెల్యే నెహ్రూ నిప్పులు చేరుగుతూ ప్రతి అంశాన్ని విశ్లేషించారు.కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని వారికోసం బడ్జెట్ లో విద్యా,వైద్యానికి పెద్దపీట వేశామని తెలిపారు.2.94 లక్షల కోట్ రూపాయల బడ్జెట్ లో బీసీ లకు,ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల మీద దృష్టి సారించిన ప్రభుత్వం పంచాయితీ రాజ్ శాఖకు 16 వేల 739 కోట్ల రూపాయలు కేటాయించిందని అలాగే రోడ్ల్ అభివృద్ధికి 9554 కోట్ల రూపాయలు కేటాయించారని చెప్పారు.విద్యా వ్యవస్థలో నూతన మార్పులు తీసుకొచ్చే విధంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేసిన కూటమి ప్రభుత్వం 30 వేల కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు.మహిళా శిశు సంక్షేమం కోసం 4280 కోట్ల,ఎస్సీ ల సంక్షేమం కోసం 18497 కోట్ల రూపాయలు,ఎస్టీ అభివృద్ధి కోసం 7557 కోట్ల రూపాయలు,ఎస్టీ ల అభివృద్ధి కోసం 7557 కోట్ల రూపాయలు బడ్జెట్ లో కేటాయించినట్లు జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. అసెంబ్లీకి వచ్చి బడ్జెట్ పై ప్రశ్నించే దమ్ము జగన్మోహన్ రెడ్డికి లేకే అసెంబ్లీకి రావటం లేదని అనేకమంది ఇద్దరి ముగ్గురితో కూడా అసెంబ్లీలో పోరాడారని 11 మంది ఎమ్మెల్యేలతో ఉన్న జగన్మోహన్ రెడ్డి గెలిచిన ఎమ్మెల్యేలను అసెంబ్లీకి రాకుండా అడ్డుకుంటూ తమ నియోజకవర్గాల్లో సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించలేని స్థితిలో వైసీపీ ఎమ్మెల్యేలు ఉన్నారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, మంగ రౌతు రామకృష్ణ, కొత్త కొండబాబు, దాసరి తమ్మన్న దొర, వేములకొండ జోగారావు, గోడే బాల తదితరులు పాల్గొన్నారు.

## వరి చీడపీడల పై రైతులకు అవగాహన



పొన్నూరు నవంబర్ 12. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలోని తాళ్లపాలెం, మామిళ్లపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఏవో మేఘాల వెంకట్రామయ్య పాల్గొని మాట్లాడుతూ వరి పొలాలు వెన్ను బయటకు వచ్చి పూత దశలో ఉన్నాయి. ప్రస్తుత వాతావరణం అగ్గి తెగులు ఆశించుటకు ఆస్కారం ఉంది కనుక రైతు సోదరులందరూ ట్రై సైక్లోజోల్ 75%%ర్రా% అనే తెగులు మందుని 120 గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరానికి పిచికారి చేయాలన్నారు. పాము పొడ తెగులు ఆశించిన యెడల హెక్సా కొనజోల్ 5% %ూజ% అనే తెగులు మందుని 400 మిల్లీలీటర్లు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటితో కలిపి పిచికారి చేయాలి.ప్రకృతి వ్యవసాయం నుండి సప్త ధాన్యంకుర కషాయం వరి పైరు మీద పిచికారి చేస్తే గింజ లావుగా, బరువుగా తయారవుతుందని తెలియజేయడం అయినది.ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి, ప్రకృతి వ్యవసాయం శాఖ సిబ్బంది రాజారత్నం, రామాంజనేయులు రైతు సేవ కేంద్రం సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పని చేసి వికారాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని దిశ చైర్మన్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవంబర్ 12 (జనం రిపోర్టర్): కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం చైర్మన్ కొండ విశ్వేశ్వర్ అధ్యక్షతన జరిగింది. దిశ వైస్ చైర్మన్ డి.కే.అరుణ , జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, చేవెళ్ళ, తాండూర్ శాసన సభ్యులు కాలే యాదయ్య, మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ లతో కలిసి చైర్మన్ కేంద్ర ప్రభుత్వం నుండి వివిధ శాఖలకు వచ్చే నిధులకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు నిశ్వర్ధపరంగా పనిచేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలను ఇవ్వడం జరుగుతుందని, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. దిశ ప్రాముఖ్యతను గుర్తించి సమావేశంలో ప్రతిపాదించిన, చర్చించిన, పరిష్కార విషయాలను 3 మాసాలకు సమీక్షించుకోవలసిన అవసరం వుందని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో పాటు స్వచ్ఛ భారత్ కింద బాత్ రూమ్ లకు ప్రాధాన్యత కల్పిస్తూ కొత్త వాటికి ప్రతిపాదనలు ఇవ్వకుండా మరమ్మతులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన సూచించారు. ఉజ్వల పథకంలో భాగంగా మున్సిపల్ పరిధిల్లోని పనులు చేపట్టాలని సూచించారు. పర్యాటక కేంద్ర అభివృద్ధికి 100 కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఇందులో భాగంగా అమృత్ పథకం కింద రైల్వే స్టేషన్ కు సంబంధించిన పనులకు కొంత నిదులను



కేటాయించి అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ రంగాల్లో కేంద్ర ప్రభుత్వం అందించే నిధులను రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని చైర్మన్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖలకు మంజూరు చేసిన నిధుల వివరాలు అదేవిధంగా ప్రతి బ్యాంక్ కు నిర్దేశించిన లక్ష్యాల వివరాలతో దిశ సమావేశానికి అధికారులు హాజరు కావాలని చైర్మన్ ఆదేశించారు. బ్యాంకర్లకు నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా అమలు చేసేలా చూడాలని ఆయన బ్యాంకర్లకు సూచించారు. బోర్లు వేసి వాటిని మూసివేయక పోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వాటిని అరికట్టేందుకు నీరు పడకుండడంతో వదిలివేసిన బోర్లను వెంటనే పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ భారత్ కింద నిర్మాణాలు చేపట్టిన మరుగుదొడ్ల నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ లను వివరాలు అడిగి తెలుకున్నారు. అంగన్వాడీ కి పక్కా భవనాలు వుండేలా చర్యలు తీసుకోవాలని దిశ వైస్ చైర్మన్ డి.కే.అరుణ సూచించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన అంగన్వాడీ భవనాలు పూర్తి చేయాలని ఆమె తెలిపారు. పోషణ అభియాన్ కింద అంగన్వాడీలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషక ఆహారంతో పాటు బాలామృతాని అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో భాగంగా పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, ఉపాధి హామీ, విద్యుత్ , మిషన్ భగీరథ, జాతీయ రహదారులు, భూగర్భ జలాలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, నామినేటెడ్ సభ్యులు వడ్ల నందు, రాజశేఖర్, జానకిరామ్, లలిత, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్, వెంకటయ్య, విక్రమ సింహ్మ రెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పొన్నూరులో ఆక్రమణల తొలగింపుకు శ్రీకారం..



పొన్నూరు నవంబర్ 12. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో రోడ్డు మార్జిన్ లో ఉన్న ఆక్రమణల తొలగింపుకు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు శ్రీకారం చుట్టారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు కమిషనర్ రమేష్ బాబు గత వారం రోజుల క్రితం చీరాల బస్టాండ్ వైపు ఆక్రమణలు తొలగించారు. మంగళవారం చీరాల బస్టాండ్ ఎదురు వైపు జిబిసి రోడ్డు ప్రక్కన ఆక్రమణలను క్రమబద్ధంగా తొలగిస్తున్నారు. వ్యాపార వర్గాలతో ఆయన సమావేశం మై ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా రోడ్డు అభివృద్ధి పనులలో భాగంగా ఆక్రమణలను తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆక్రమణల తొలగింపు పై పట్టణ ప్రజలు కమిషనర్ రమేష్ బాబును అభినందనలతో ముంచేత్తుతున్నారు. దశాబ్దాలుగా ఉన్న సమస్యను గతంలో పట్టణములో పనిచేసిన మున్సిపల్ కమిషనర్లు కన్నెత్తి కూడా చూడలేదని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎట్టకేలకు ఆక్రమణలను తొలగిస్తున్న కమిషనర్ తో పాటు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు అభినందనలు తెలిపారు.

## ప్రాణాల పోతేనే స్పందిస్తారా!..



పొన్నూరు నవంబర్ 12. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం జిబిసి రోడ్డు లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాద భరితంగా మారింది. ట్రాన్స్ఫార్మర్ పై పిచ్చి మొక్కలు, ముళ్ళపోదలు పెరిగిపోయి ఉండటం వలన కొద్దిపాటి వర్షం, గాలులకే నిప్పురవ్వలు చెలరేగి పెద్దపెద్ద మంటలు వస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ట్రాన్స్ఫార్మర్ వద్ద పెద్ద పెద్ద మంటలు చెలరేగాయని స్థానిక ప్రజలు పేర్కొన్నారు. పిచ్చి మొక్కలు పెరిగి చిట్టడవిని తలపిస్తున్నఈ ప్రాంతాన్ని పట్టణ విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవటం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవటం లేదని ప్రాణాలు పోతే కానీ పట్టించుకోరా అని వారు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ప్రాణాంతకరంగా మారిన ట్రాన్స్ఫార్మర్ ప్రాంతాన్ని శుభ్రం చేసి ప్రమాదాలు జరగకుండా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# వెంనూర్ గ్రామ సమస్యల పరిష్కార సభా....

## శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులకు అండగా నేనున్నా....

## రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్.....




రామగుండం/**నవంబర్ 12(జనం రిపోర్టర్):** పాలకుర్తి మండలం వెంనూర్ గ్రామంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం రామగుండం ఎమ్మెల్యే వెంనూర్ గ్రామంలో పర్యటన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం లో అర్ అండ్ అర్ ప్యాకేజీ లో అనేక అవకతవకలు జరిగినవి, ఆ సందర్భంలో పొట్యాల, ముర్మూర్, మద్దిర్యాల, వెంనూర్, కుక్కల గూడురు ఇలా ఎల్లంపల్లి ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన ప్రతి కుటుంబం ఆయాల్లా నా దగ్గరకు వచ్చి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల మాయాజాలం గురించి చెప్పడం జరిగింది , అప్పుడు నేను మాట ఇచ్చిన మన ప్రభుత్వం వస్తుంది మీరు ఎవ్వరు అధైర్య పడకండి నేనున్నా అని భరోసా కలిపించినాం. మాట ఇచ్చిన విధంగా ఈ నెల చివరికల్లా ప్రభుత్వం ద్వారా సర్వే చూపించి నిజమైన అర్హులకు అర్ అండ్ అర్ ప్యాకేజీ డబ్బులు అందిస్తా అని తెలియజేసారు.

కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6 గ్యారెంటీ లు..

ఇచ్చిన మాట ప్రకారంగా 11 నెలలు డగవక ముందే సాధ్యమైన అన్ని హామీలు నెరవేరుస్తూ, ప్రజల మద్దతు పొందుతున్న ప్రజా పాలన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీ లలో చేయూత: తెలంగాణ ప్రజలకు చేయూత ఇవ్వాలని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా కలిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీది. గృహ జ్యోతిలి: ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలని, తెలంగాణ రాష్ట్రం లో ఏ ఒక్క ఇల్లు కూడా విద్యుత్ సరఫరా లేకుండా ఉండకూడదు అని ,200 యూనిట్ల వరకు ప్రతి కుటుంబానికి ఉచితంగా విద్యుత్ అందజేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. మహాలక్ష్మి: తెలంగాణ రాష్ట్రం లో ఉన్న ప్రతీ అక్క- చెల్లమ్మ లు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్న, ఉచితంగా బస్ సౌకర్యం కల్పించినది మీకు కనిపించడం లేదా...! యువ వికాసం: యువ వికాసం పథకం ద్వారా ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ 4వ. తరగతి నుండి 12వ. తరగతి వరకు ప్రపంచంతో పోటీ పడుతూ... అన్ని సౌకర్యాలతో నిర్మించడానికి శంకుస్థాపన చేస్తున్నాం అది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి, ప్రజా పాలన... రైతు భరోసా: ఎద్దు ఏడ్చిన ఎవసం, రైతు ఏడ్చినా రాజ్యం, చరిత్రలో బాగుపడింది లేదు అందుకే రాష్ట్రం లో ఏ ఒక్క రైతు కట్లో కన్నీరు ఉండకూడదు అని దృఢ సంకల్పం తో కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో తనకు సాధ్యం కాని లక్ష రుణమాఫీ ని ,9 నెలల కాలంలోనే 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేస్తున్న రైతు బంధవుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ఈ పంట కాలం నుండి వరి పంటకు 500 బోనస్ ఇవ్వడానికి అధికారులకు అన్ని ఆదేశాలు ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.. ఇందిరమ్మ ఇండ్లు: 20 నవంబర్ నుండీ ఇల్లు లేని ప్రతి నీరు- పేద కుటుంబాలకు 5 లక్షల వరకు ఇచ్చి, వారికి నీడ కల్పించడానికి సిద్ధంగా ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం, ఇవన్నీ యేడాది పాలన గడవకముందే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వెంనూర్ గ్రామ ప్రజలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ మాధవరావు



(హనుమంతునిపాడు నవంబర్ 12 జనంరిపోర్టర్ ): హనుమంతునిపాడు ఎస్ఐ కే. మాధవరావు పలు వాహనాలను సోమవారం తనిఖీ చేశారు.మండలంలోని వేములపాడు రోడ్డులో ద్విచక్ర వాహనాల ఈ చలాన మరియు డ్రైవింగ్ లైసెన్స్ లను పరిశీలించారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ లు రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నీయమనిభందనలు పాటించకపోతే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఆటోలలో పరిమితికి మించి లోడు ఉంటే ఫైన్ విధించబడుతుందని హెచ్చరించారు

## ధారూర్ మెథడిస్ట్ మొదటి రోజు జాతరకు ప్రత్యేక ప్రార్ధన చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నుర్జం పల్లి నర్సిములు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ధరూర్ నవంబర్ 12( జనం రిపోర్టర్): ప్రతి సంవత్సరం క్రిస్ మస్, పండుగ ముందు జరిగే పవిత్ర ధారూర్ మెథడిస్ట్ జాతర ప్రారంభోత్సవం సందర్బంగా మొదటి రోజు జాతరకు వెళ్లి దైవ ప్రార్ధనలు చేసిన, బంట్వారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నుర్జంపల్లి నర్సిములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసాక్, పంది వెంకటయ్య, సుదర్శన్ ఏలీయా, వెంకటేష్ తదితరులు పాల్గొని దైవ ప్రార్ధనలు చేశారు.అందరు కూడా భక్తి శ్రద్ధలతో, ధారూర్ జాతరకు కుటుంబ సమేతంగా వెళ్లి, దేవున్ని పూజించాలని వేడుకున్నారు

## గ్రామాభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ




(కాకుమాను నవంబర్ 12 జనం రిపోర్టర్): స్థానిక ఎం పి డి ఓ కార్యాలయంలో మంగళవారం జి పి డి పి కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులు ,డిజిటల్ అసిస్టెంట్ లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఎం పి డి ఓ యుగకీర్తి పాల్గొని ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలోని సమస్యలను గుర్తించి అభివృద్ధిపై అధికారులు చేపట్టుబోవు వివిధ పనులపై శిక్షణ ఇచ్చారు.గుర్తించిన పనులను వెంటనే కేంద్ర కార్యాలయానికి పంపాలని చూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ,డిజిటల్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

## మై నర్లు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు



రేపల్లె నవంబర్ 12 జనం రిపోర్టర్ : నగరం సెంటర్లో వాహనాలు తనిఖీ చేస్తున్న రేపల్లె రూరల్ సీఐ ఆర్ సురేష్ బాబు మరియు నగరం ఎస్సై భార్గవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. వాహనాలు నడిపేవారు ప్రతి ఒక్కరు వాహానానికి సంబంధించిన పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలన్నారు. లైసెన్స్ లేకుడ వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.తల్లి దండ్రులు మైనర్ లకు వాహ నాలు ఇవ్వరదన్నారు

## పొలం పిలుస్తోంది




(కాకుమాను నవంబర్ 12 జనం రిపోర్టర్): మండలంలోని లింగంగుంట్ల పాలెం మరియు వల్లూరు గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి కె.కిరణ్మయి మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.కిరణ్మయి వరి పొలాలను సందర్శించి రైతుల తో మాట్లాడటం జరిగింది. వరి పైరుకు కంకి నల్లి కి పిప్రోనిల్లు వన్ మిల్లీలీటర్ ఒక లీటర్ నీటికి కలిపి పంటమీద పిచికారి చేసుకోవాలి మరియు ఈ వాతావరణానికి అగ్గి తెగులు ఆశించవచ్చునని ట్రై సైక్లోజల్ 2జి 1లీటరు నీటికి కలిపి ద్రావణాన్ని పిచికారి చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి రైతులకు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో వి ఎ ఎ లు , హేమంత్, శివప్రసాద్ , లింగంగుంట్ల పాలెంగ్రామ సర్పంచి, మరియు ఆయా గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని సన్మానించిన బిజెపి నాయకులు



కోట్ పల్లి జనం రిపోర్టర్ (నవంబర్ 12): గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుందని బిజెపి యువ నాయకులు మాల బందెయ్య అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దిశా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి ఆయన శాలువాతో సన్మానించారు. దిశ కమిటీ నామినేట్ మెంబర్గా నియమితులైన వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందును శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధిలో బిజెపి పాత్ర కీలకమని అన్నారు. ఎంపీ కోట కింద ప్రతి గ్రామంలో సిసి రోడ్లను వేసి గ్రామాల రూపురేఖలు మారుస్తామని అన్నారు. కోటపల్లి మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో ఎంపీ నిధులను తెచ్చి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.

## గుంటూరు పల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్....



రామగుండం/**నవంబర్ 12(జనం రిపోర్టర్):** గుంటూరు పల్లి గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. రామగుండం నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలను అభివృద్ధి వైపు తీసుకెళ్లడంలో రాజీ లేకుండా, పని చేస్తానని ప్రజలు మనకు ఇచ్చిన ఈ ప్రజా పాలన ను సమర్ధవంతంగా ప్రజలకు అందచేయడం కోసమే నిరంతరాయంగా శ్రమించి, ఈ ఇందిరమ్మ ప్రభుత్వ ఫలాలను ప్రజలకు చేరువ చేయడానికి నేను సారథి లాగా ఉంటామని, ఇంకా ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న నేరుగా నన్ను సంప్రదించి మీ గ్రామ అభివృద్ధి లో మీరు భాగస్వామ్యం కావాలని కాంగ్రెస్ నాయకులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు పల్లి గ్రామ అధ్యక్షుడు యర్రం. హరినాథ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జక్కుల.మల్లేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మెట్టు.బ్రహ్మానంద రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మెట్టు.రామదాసు రెడ్డి, మాజీ సర్పంచ్ చిట్టబోయిన.రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళా సంఘాలు,మండల మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు పల్లిలో వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

### రైతు కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...

### రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్....



రామగుండం /**నవంబర్ 12(జనం రిపోర్టర్):** రైతుల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. పాలకుర్తి మండలం గుంటూరు పల్లి మంగళవారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ప్రారంభించారు. ఈసందర్భంగా గౌరవ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని ,రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు. దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని, మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010, 64, 118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సమాఖ్య సంఘం నిర్వహులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో ఎంఆర్పీఎస్ జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం

### అల్లూరి జిల్లా ఎంఆర్పీఎస్ అధ్యక్షులుగా మోర్త బుజ్జి బాబు



రాజవొమ్మంగి /**నవంబర్ 12(జనం రిపోర్టర్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం మైదానంలో జిల్లా ఉన్నటువంటి మాదిగలు కలసి మంగళవారం ఎమ్మార్పీఎస్ జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉత్తరాంధ్ర కోస్తా జిల్లాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ పాల్గొన్నారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఏజెన్సీలోని మాదిగలకు ఏ ప్రభుత్వం వచ్చినా న్యాయం జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి ఎన్నో ఆటు పోటును ఎదుర్కొని ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగ జాతి అందించే దిశగా అడుగులు వేసి ముందుకు సాగుతున్నారన్నారు ఆయన గొప్పతనాన్ని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న మాదిగలకు వివరించారు అనంతరం అల్లూరి జిల్లాలో ఎంఆర్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షులుగా మోర్త బుజ్జి బాబు,నిడమర్తి చిన్న బాబు రాష్ట్ర కార్యదర్శిగా,మండల కన్వీనర్ గా నూకరాజు ను ఏకగ్రీవం నియమించారు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈకార్యక్రమంలో మాదిగ పెద్దలు బోడపాటి కామరాజు,గుండెపల్లి జీవరత్నం,పిల్లి కిరణ్,అయినవిల్లి తాతారావు,కోరుబిల్లి నూకరాజు,పెదపూడి లోవరాజు,మోర్త శ్రీను తదితరులు పాల్గొన్నారు

## జనసేన పార్టీ నాయకులతో సమీక్ష నిర్వహించిన వర్రాణం



పొన్నూరు/**నవంబర్ 12(జనం రిపోర్టర్):** గుంటూరు జిల్లా పొన్నూరు జనసేన పార్టీ కార్యాలయంలో మండల గ్రామ జనసేన నాయకులతో నియోజకవర్గం సమన్వయకర్త వర్రాణం మార్కండేయ బాబు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల్లో ఉన్న ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు , ప్రభుత్వం విడుదల చేసిన 15 వ ఫైనాన్స్ నిధులను గ్రామాల్లో ఏ విధమైన అభివృద్ధి జరుగుతున్నవి పలు అభివృద్ధి పనులు సమస్యలపై క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, గ్రామ అధ్యక్షులు, మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి...

### పేకాట ఆడుతున్న 09 ముగ్గురు వ్యక్తులను పట్టుకొన్న టాస్క్ ఫోర్స్ పోలీసులు....



రామగుండం/**నవంబర్ 12(జనం రిపోర్టర్):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ సింగి రెడ్డి పల్లి గ్రామం శివారు ప్రాంతం సమీపంలో, రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, ఎస్ఐ రాజేష్ సిబ్బంది, గోదావరిఖని 2 టౌన్ పోలీస్ తో కలిసి పేకాట స్థావరం పైన రైడ్ చేసి 09 మంది వ్యక్తులను , 71,690/- రూపాయల నగదు, 09 మొబైల్ ఫోన్లు, నాలుగు బైక్ లు, పేక ముక్కలు పట్టుకోవడం జరిగింది. మరో ఇద్దరు పారిపోయినారు. పట్టుబడిన వ్యక్తులను స్వాధీనం చేసుకున్న నగదు, నాలుగు బైక్ లు, సెల్ ఫోన్లు , పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని 2 టౌన్ పోలీస్ వారికీ అప్పగించినట్లు తెలిపారు.

## విభిన్న ప్రతిభావంతుల దినోత్సవానికి తరలిరండి

## పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్

### - మండల అధ్యక్షునిగా అలుసూరి శివకోటి



నందలూరు, నవంబర్ 12, జనం రిపోర్టర్: నందలూరు మండల పరిధిలోని విభిన్న ప్రతిభావంతులు త్వరలో జరగబోయే ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం లో పాల్గొని విజయవంతం చేయాలని రాజంపేట విభిన్న ప్రతిభావంతుల పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక రైల్వే యూనియన్ ఆఫీస్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండలంలోని విభిన్న ప్రతిభావంతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ నందలూరు మండలంలోని విభిన్న ప్రతిభావంతులందరూ డిసెంబర్ 12 వ తేదీన రాజంపేట నందు పార్లమెంటు స్థాయిలో నిర్వహించబోయే ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా అందరూ పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా కోరడం జరిగింది. అలాగే నందలూరు మండల నూతన అధ్యక్షునిగా జాతీయ స్థాయి క్రికెట్ క్రీడాకారుడు అలుసూరి శివకోటిని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా శివ కోటి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు అప్పగించిన బాధ్యతలను పూర్తి చేయడానికి కృషి చేస్తానన్నారు. నందలూరు మండలంలోని విభిన్న ప్రతిభావంతులందరూ పార్లమెంటు స్థాయిలో నిర్వహించబోయే కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొని పండుగ వాతావరణం గా ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించుకోవడానికి నందలూరు మండలం నుండి తరలి రావాలని కోరడం జరిగింది. అలాగే భవిష్యత్తులో నందలూరు మండలంలోని విభిన్న ప్రతిభావంతులకు ఎటువంటి సమస్యలు వచ్చినా తాను ముందు ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు పుల్లంపేట మండల అధ్యక్షుడు సుబ్బనరసారెడ్డి, రాజంపేట ఉపాధ్యక్షుడు ఖాదర్ భాష, సెక్రటరీ వెంకట ప్రసాద్, సభ్యులు వెంకటసుబ్బయ్య, మౌలాలి ,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయంతో కూడిన ఆర్థికా భివృద్ధి మన లక్ష్యం కావాలి

### ఈ ఓ అర్ డి శ్రీనివాస రావు



చీరాల నవంబర్ 12(జనం న్యూస్): గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక 2025-26 తయారీ ప్రక్రియల గురించి మంగళవారం మండల పరిధి లో ని ప్రజా పరిషత్ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శులకు ,డిజిటల్ అసిస్టెంట్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా ఈ ఓ అర్ డి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నిధులతోపాటు అందుబాటులో ఉండే వనరులతో ప్రజల అవసరాలను ప్రాధాన్యతా క్రమంలో తీర్చేందుకు గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని చెప్పారు. ప్రజలకు ఆర్థిక అభివృద్ధి తో పాటు సామాజిక న్యాయం కూడా దక్కేవిదంగా ప్రణాళికలకు రూపకల్పన చేయాలని తద్వారా పేదరికం లేని , ఆరోగ్యవంతమైన పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపు నిచ్చారు. వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యు ఆర్ డి శ్రీనివాసరావు సెక్రటరీలు మోహన్ రంగా టి వెంకటేశ్వరరావు టీ మాల్యాద్రి రావు పరణం పూర్ణ కుమారి సచివాలయ సెక్రటరీ లు, డిజిటల్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి ప్రాంతంలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ఇండస్ట్రీ ఏర్పాటు

ఇండస్ట్రి ఏర్పాటుకు ముందుకు వచ్చిన రిలయన్స్ సంస్థ

ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఉగ్ర.



(కనిగిరి నవంబర్ 12 జనంరిపోర్టర్ ): కనిగిరి ప్రాంతంలో కంప్రెస్ట్ బయో గ్యాస్ ఇండస్ట్రి స్ నిమ్జ్ కారిడార్ లో ఏర్పాటుకు రిలయన్స్ సంస్థ ముందుకు వసచ్చినట్లు కనిగిరి శ్యాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. వెనుక బడిన కనిగిరి ప్రాంతానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శ్యాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి తోపాటు ప్రకాశం జిల్లా టిడిపి ఎమ్మెల్యేలు, ఇంచార్జిలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లు కృతజ్ఞతలు తెలిపారు

## హసన్ పర్తి మండల మీడియా మిత్రులకు ఇంటి స్థలాలు ఏర్పాటు చేయాలి

శనిగరం స్వరూప వెంకటేశ్వర్లు



హసన్ పర్తి మండలం నవంబర్ 12 జనం రిపోర్టర్: హసన్ పర్తి మండల విలేకరులకు ఇంటి నివేషణ పట్ట మంజూరు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరుతూ హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది శనిగరపు స్వరూప జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శనిగర వెంకటేష్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి. సమాజంలో సేవ స్వచ్ఛందంగా కార్యక్రమంలో ముందు భాగంలో ఉండేవారు పత్రిక విలేకరులు మీడియా రిపోర్టర్లు. సొసైటీలో జరిగే అవినీతి అక్రమాలను లంచగొండి అధికారులను భూకబ్జాదారులను కలం ద్వారా పత్రికల్లో నిజాలను నిర్భయంగా ప్రజలకు చేరవేసే పత్రిక రిపోర్టర్లు.కరోనా కాలంలో చాలామంది విలేకరులు మరణించినారు వారి గురించి కేంద్ర ప్రభుత్వం బిజెపి మోడీ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ పట్టించుకోలేదు.నేటి కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమల్లో ప్రజల మెప్పుతో ప్రజా పాలన చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలలో భాగంగా హసన్ పర్తి మండల విలేకరులకు ఇంటి ఎలివేషన్ స్థలాలతో ఇందిరమ్మ ఇండ్లను దీనికి కలెక్టర్ మంజూరు చేయించి ఇప్పించుట కొరకు మా వంతు సహాయ సహకారాలతో కృషి చేస్తామని హామీ ఇచ్చినారు అని తెలియజేశారు

## కార్పొరేటర్ నివాసంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే



హసన్ పర్తి మండలం నవంబర్ 12 జనం రిపోర్టర్: గ్రేటర్ వరంగల్ పరిధి 41 డివిజన్ లోని నాగేంద్ర నగర్ లో కార్పొరేటర్ పోశాల పద్మా స్వామి ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్ సర్వేలో భాగంగా కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్ ను 41వ డివిజన్ కార్పొరేటర్ పద్మ భర్త స్వామి అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరేటర్ కుటుంబ వివరాలు నమోదు చేస్తుండగా ఎన్యుమరేటర్ కు కార్పొరేటర్ భర్త స్వామి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సర్వే సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరేటర్లు, ప్రణీత, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ ను కలిసిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం



హసన్ పర్తి మండలం నవంబర్ 12 జనం రిపోర్టర్: స్థానిక సంస్థలల్లో 42 శాతం రిజర్వేషన్, బీసీల కుల గణన వంటి అంశాల అమలులో ఎటువంటి లోపాలు తలెత్తకుండా చూడాలని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధుల బృందం బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావుని మంగళవారం రోజున హైదరాబాద్లో కలిశారు. మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ తో కలిసి మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్, కమిషన్ చైర్మన్ ను కలిశారు. కమిషన్ చైర్మన్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సమగ్ర సర్వేను స్వాగతిస్తూనే అందులోని కొన్ని ప్రశ్నలు అభ్యంతర కరంగా ఉన్నాయని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. కులగణన పూర్తయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేలా చూడాలని కోరారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు బడ్జెట్లో అత్యధిక నిధులు బీసీల అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించేలా చూడాలని కోరారు గత ప్రభుత్వ హయాంలో బీసీ సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు అయ్యాయి అని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ పథకాల అమలు అయ్యేలా చొరవ చూపాలని కోరారు మహాత్మ జ్యోతిరావు బాపులే విదేశీ విద్యా నిధి అందక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు

## మంత్రి కి గోదావరి ఇషిక పైన ఉన్నా అభిమానం గెల్పించి మంత్రినిచేసిన ఆదివాసీ దళిత బహుజన వర్గాలపై లేకపోవడం బాధాకరం



**/నవంబర్ 12(జనం రిపోర్టర్):** ఏటూరునాగారం మండల కేంద్రంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షమా శాఖ మంత్రి నియోజకవర్గం లో ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంతం నుండి వెళ్లే గోదావరి ఇషిక మీద ఉన్నా అభిమానం గెల్పించి పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షమా శాఖమంత్రిని చేసిన ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలపై లేకపోవడం బాధాకరం అన్నారు. అదేవిదంగా నాడు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ప్రజల ప్రాణాలకు తెరాస ప్రభుత్వం లో రక్షణ లేదాని మాట్లాడిన నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి ఇషిక ర్యాంపులపైన కానీ ఇషిక లారీల వలన ప్రాణాలు గాలిలో కలిచి పోతున్నా మాట్లాడక పోవడానికి కారణం ఏమిటో నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి చెప్పాలని అన్నారు. ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంతాల ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు మేధావులు ఉద్యోగా నిరుద్యోగులు అర్థం చేసుకొని గోదావరి నుండి ఇషిక ను తరలించకుండా లారీల ను అడ్డుకుంటే మాత్రమే అక్షిడెంట్లు కాకుండా ఉంటాయని అన్నారు ఇప్పటికైనా మంత్రి జోక్యం చేసుకొని ఇషిక లారీలకు అడ్డుకట్ట వెయ్యకుంటే ప్రజలపక్షణ బీజేపీ పోరాటం చెయ్యడానికి సిద్ధంగా ఉన్నధాని బీజేపీ దళిత మోర్చా అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

## సీ ఎం ని కలిసిన పటాన్చెరు ఎమ్మెల్యే జి ఎం ఆర్,

పటాన్ చేరు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి.

ఆర్డీవో కార్యాలయం, రిజిస్ట్రేషన్ కార్యాలయం, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు జీవోలను అమలుపరచండి.

సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,



పటాన్చెరు నియోజకవర్గం/**నవంబర్ 12(జనం రిపోర్టర్):** శరవేగంగా అభివృద్ధి చెందిన పటాన్చెరు నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని.గత ప్రభుత్వ హాయంలో మంజూరైన రెవెన్యూ డివిజన్, పాలిటెక్నిక్ కళాశాల, రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ఏర్పాటు చేయడంతో పాటు తగిన సిబ్బందిని కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల వివరాలను వివరించడంతోపాటు చేపట్టబోయే పనుల వివరాలను నివేదిక రూపంలో అందించారు. రాష్ట్ర రాజధానికి కూత వేటు దూరంలో ఉన్న పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో నూతన కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు ఏర్పాటవుతుండడంతో ఇందుకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన చేయాల్సి వస్తోందని తెలిపారు. అభివృద్ధి పనులకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. నియోజకవర్గానికి మంజూరైన రిజిస్ట్రేషన్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యాలయాలకు సంబంధించి స్థలాలు సిద్ధంగా ఉన్నాయని ఆయన సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రిజిస్ట్రేషన్లు, ఆర్డిఓ కార్యాలయం పనుల కోసం నిత్యం పటాన్చెరు ప్రజలు జిల్లా కేంద్రమైన సంగారెడ్డికి వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. అతి త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## ఫేక్ పోస్టులు పెట్టే సంస్కృతి టీడీపీదే: పేర్నినాని

కృష్ణాజిల్లా:ఫేక్పోస్టులు పెట్టే సంస్కృతి టీడీపీదేనని మాజీ మంత్రి,వైఎస్సార్సీపీ కృష్ణాజిల్లా అధ్యక్షులు పేర్నినాని మండిపడ్డారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి కుటుంబ సభ్యుల ఫోటోలతో పెట్టిన పోస్టులు డీజీపీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ మేరకు పేర్నినాని సోమవారం(నవంబర్ 11) మీడియాతో మాట్లాడారు. 'డబ్బులిచ్చి పోస్టులు పెట్టే సంస్కృతికి తెరలేపింది టీడీపీ కాదా. వైఎస్ జగన్ కుటుంబ సభ్యుల ఫోటోలతో పోస్టులు పెట్టిన వారిని చంద్రబాబు,పవన్కు దమ్ముంటే అరెస్ట్ చేయండి. మీ ఇంట్లో ఆడవాళ్లే ఆడవాళ్లా. ఇలాంటి పోస్టులు ఎవరు పెట్టినా తప్పే. వాళ్లు చేసిన తప్పే మనం చేయొద్దు. టీడీపీ,జనసేన,బీజేపీకి చెందిన వాళ్లు తప్పుడు పోస్టులు పెడితే కేసులు పెట్టండి. వాళ్లు బూతులతో ఫోటోలు పెట్టారని మనం పోస్టులు పెట్టొద్దు. మనం సంస్కారవంతంగా వ్యవహరిద్దాం. పెద్దపెద్ద మాటలు చెప్పే చంద్రబాబు,పవన్ను సూటిగా ప్రశ్నిస్తున్నా. నాభార్య గురించి ఎన్నో సార్లు యూట్యూబ్ లో తప్పుడు పోస్టులు పెట్టించారు.మాకు మీలాగా దొంగ ఏడుపులు ఏడవడం రాదు. భయపెట్టాలనే వందల మందిపై తప్పుడు కేసులు పెడుతున్నారు. ఇక్కడితో అయిపోతుందని అనుకోవద్దు. నక్కిన శ్యామ్ అనే యువకుడిని చిత్రహింసలకు గురిచేశారు. తప్పుడు కేసులు పెట్టే పోలీసులకు ఆ కుటుంబాల ఉసురు తగులుతుంది. మీరు రిటైర్ అయ్యేవరకు చంద్రబాబే ముఖ్యమంత్రిగా ఉంటాడనుకుంటున్నారా..? సోషల్ మీడియా పేరుతో పెడుతున్న తప్పుడు కేసులపై పోరాడతాం. రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తాం'అని పేర్నినాని పేర్కొన్నారు.


## ముగిసిన బీఏసీ.. ఎవరికోసమో అసెంబ్లీ సమావేశాలు ఆగవు..!

**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఈ రోజు ప్రారంభం అయ్యాయి.. బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత అసెంబ్లీ సమావేశాలు బుధవారానికి వాయిదా పడ్డాయి.. రేపు ఏపీ అసెంబ్లీకి సెలవుగా నిర్ణయించారు.. రేపు ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యేలకు శిక్షణా తరగతులు నిర్వహిస్తారు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి కూటమి శాసనసభాపక్ష సమావేశం జరగనుంది.. అయితే, అసెంబ్లీ వాయిదా పడిన వెంటనే బీఏసీ సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి హాజరైన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, బీజేపీ పక్ష నేత విష్ణు కుమార్ రాజు హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. వైఎస్ జగన్ అసెంబ్లీకి రాకపోతే చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు.. అయితే, ఈ నెల 22వ తేదీ వరకూ అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తాం.. అసెంబ్లీ సమావేశాలు సీరియస్ గా జరగాలి అన్నారు.. రేపు బడ్జెట్ పై అసెంబ్లీ కమిటీ హాల్ లో ఎమ్మెల్యేలందరికీ శిక్షణ తరగతులు ఉంటాయి.. శనివారం కూడా సభ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు.. బిల్లులు, చర్చలకు అనుగుణంగా కొన్ని రోజులు రెండు పూటలా అసెంబ్లీ ఉంటుందన్నారు.. 8 బిల్లులతో పాటు ప్రభుత్వ పాలసీలకు ఆమోదం తెలపాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు. ఇక, బీఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఎవరి కోసమో అసెంబ్లీ సమావేశాలు ఆగవు అని స్పష్టం చేశారు.. ప్రజా సమస్యలపై బాధ్యతాయుతమైన చర్చ జరపడం సభ్యుల బాధ్యతగా పేర్కొన్న ఆయన.. 1995లో తెల్లవారుజామున 4 గంటలకు ముందురోజు రాత్రి భోజనం చేసిన సందర్భాలు ఉన్నాయి అని గుర్తుచేసుకున్నారు.. ఎమ్మెల్యేలు విధిగా అసెంబ్లీకి హాజరు అయ్యే విధంగా సీరియస్ గా తీసుకోవాలన్నారు.. చీఫ్ విప్, విప్ లను రేపు ఖరారు చేస్తాం అని వెల్లడించారు సీఎం చంద్రబాబు.. మరోవైపు.. జనసేన పక్షనేతగా సమావేశానికి హాజరైన మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. తాను స్పీకర్ గా ఉన్న సమయంలో సభలో చంద్రబాబు హుందాతనం చూశానన్నారు.. ఇక, బీజేపీ పక్ష నేత విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ.. కనీసం 15 రోజులైనా అసెంబ్లీ జరగాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.. ప్రజాధనం దుర్వినియోగంతో కట్టిన ఋషికొండపై చర్చ జరగాలన్నారు. ఎమ్మెల్యేలంతా ఓరోజు ఋషికొండ పర్యటన చేపట్టాలని బీఏసీ సమావేశంలో కోరారు విష్ణుకుమార్ రాజు..

## బీఆర్ఎస్.. బీజేపీకి బీ టీంగా పనిచేస్తోంది

**హైదరాబాద్, :** హైదరాబాద్లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారంపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకు బీఆర్ఎస్ కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. బీజేపీకి బీ టీంగా బీఆర్ఎస్ పనిచేస్తోందని మంత్రి ఆరోపించారు. కేసులు నుంచి తప్పించుకునేందుకు బీజేపీతో బీఆర్ఎస్ అంటకాగుతోందని పేర్కొన్నారు. మహారాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నాటి నుంచి పక్కా ప్రణాళికతో బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తుందని మంత్రి సీతక్క తెలిపారు. పదే పదే తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజా ప్రభుత్వంపై విషం చిమ్ముతోందని మంత్రి సీతక్క అన్నారు. అందులో భాగంగా మహిళల ఉచిత ప్రయాణ పథకంపై దుష్ప్రచారం చేస్తున్నారు.. అత్యవసర సమయాల్లో చేతిలో చిల్లి గవ్వ లేకున్నా మహిళలు ఉచిత ప్రయాణాలు చేస్తున్నారన్నారు. ఆటో డ్రైవర్లను ఉసి గొల్పి ధర్నాలు చేయిస్తున్నారు.. ఓలా, ఉబర్ క్యాబ్లు, బైకులు తెచ్చినప్పుడు ఆటో డ్రైవర్లు గుర్తుకు రాలేదా..? అని మంత్రి ప్రశ్నించారు. కోట్లాది మంది మహిళలకు అన్యాయం చేసేలా బీఆర్ఎస్ కుట్రలు పన్నుతోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. పంట రుణమాఫీ చేయని బీఆర్ఎస్.. ఇప్పుడు రైతులపై ప్రేమ కురిపించడం విడ్డూరంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ హయంలో 20 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేదు.. బీఆర్ఎస్ చేసిన రుణ మాఫీ వడ్డీలకు కూడా సరిపోలేదని మంత్రి సీతక్క తెలిపారు.

## అమరావతి అభివృద్ధికి ముందడుగు.. ఢిల్లీలో కీలక భేటీ



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. మళ్లీ అమరావతి అభివృద్ధిపై ఫోకస్ పెట్టింది.. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన పనులను పునర్ ప్రారంభించడమే కాకుండా.. పలు కీలక సంస్థలను అమరావతికి రప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.. ఇక, అమరావతి అభివృద్ధికి మరో ముందడుగు పడినట్టు అయ్యింది.. అమరావతి నిధుల ప్రతిపాదనపై ప్రపంచబ్యాంకు, ఏడీబీ, హడ్కో రుణాలపై ఢిల్లీలో కీలక సమావేశం జరిగింది.. ప్రపంచ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించారు.. ఈ భేటీలో కేంద్ర, రాష్ట్ర అధికారులతో పాటు ప్రపంచబ్యాంకు, ఏడీబీ, హడ్కో బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.. ఈ రోజు సాయంత్రం వరకూ త్రైపాక్షిక చర్చలు కొనసాగనున్నాయి. చర్చల తరువాత ఎంవోయూపై సంతకం చేయనున్నారు ఆంధ్రప్రదేశ్ అధికారులు.. కాగా, అమరావతి అభివృద్ధి కోసం రుణ ప్రతిపాదనకు ఆమోదం తెలుపుతూ నిన్న ఉత్తర్వులు జారీ చేసింది ఏపీ రాష్ట్ర ప్రభుత్వం.. సమావేశంలో ఏపీ తరపున సీఆర్డీఏ కమిషనర్ కె. భాస్కర్, ఏడీసీఎల్సీ ఎండీ లక్ష్మీ పార్థసారథి, ఆర్థికశాఖ కార్యదర్శి డి. సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.. మరోవైపు.. అమరావతి రాజధాని అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు సమకూర్చేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిన విషయం విదితమే.. ప్రపంచ బ్యాంక్ సహా ఇతర సంస్థల నుంచి రుణాలను కేంద్ర ప్రభుత్వం ఇప్పించనుంది.

## రేస్ కార్ల కేసుకే కంగారు పడితే ఎలా..

రాబోయే రోజుల్లో అనేక కేసులు



**హైదరాబాద్, :** కేసీఆర్, కేటీఆర్ పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఖమ్మంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేసిన అప్పులు, మిత్తిలు కట్టడం ఇబ్బందిగా ఉందన్నారు. రైతు కళ్లలో ఆనందం చూసేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ వ్యాఖ్యలు నమ్మే విధంగా లేవని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును కట్టావు.. ఎవరి కోసం కట్టారని ప్రశ్నించారు. ఎనిమిదో వింత కాళేశ్వరం ఎవ్వరూ కూలకొట్టకుండానే కూలి పోయింది.. దానికి మీరు బాధ్యులు కాదా అని దుయ్యబట్టారు. మాజీ మంత్రి కేటీఆర్ తనను ఉద్దేశించి వ్యాఖ్యలు చూస్తే ఆశ్చర్యం వేసిందని వ్యాఖ్యానించారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రితో మీకు పని ఏమిటి..? రేస్ కార్లలో అవకతవకలు జరిగాయని ప్రభుత్వం గుర్తించింది.. ఏసీబీ కార్ల రేస్ పై చట్ట ప్రకారం ప్రశ్చించేందుకు ప్రయత్నాలు చేసింది.. 13 రోజుల క్రితం కార్ల రేస్ వ్యవహారంలో కేటీఆర్ను విచారించేందుకు గవర్నర్కి ఏసీబీ విజ్ఞప్తి చేసిందన్నారు. గవర్నర్ నుంచి త్వరలో అనుమతి వస్తుందని తెలిపారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసి కేసులు విత్ డ్రా చేసుకునేందుకు ఢిల్లీ వెళ్ళారా.. మీ తప్పులు మాఫీ చేయించుకునేందుకు బీజేపీ నేతలను కలవడానికి ఢిల్లీ వెళ్లారని మంత్రి పొంగులేటి తెలిపారు. కవిత కేసు మాదిరిగానే కార్ల రేస్ కేసులో బయట పడేందుకు ఢిల్లీ వెళ్లినట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని మంత్రి పొంగులేటి అన్నారు. గతంలో చెప్పినట్లుగా దీపావళి, తాటాకుల బాంబు ఏదైనా కావచ్చు.. మీరు చెప్పినట్లుగా అది తుస్సు బాంబు కావచ్చున్నారు. విదేశాలకు పంపిన రూ. 55 కోట్లు చట్టంలోని ఏ యాక్ట్ ప్రకారం పంపారు.. ఒప్పందం కాక ముందే మీరు విదేశాలకు డబ్బుల మీ సంస్థలకు పంపింది నిజం కాదా అని ప్రశ్నించారు. కేబినెట్ అప్రూవల్ లేకుండా ఎలా విదేశాలకు ఎలా పంపారని అన్నారు. దేశానికి సంబంధించిన డబ్బు విదేశాలకు పంపాలంటే ఆర్బీఐ అనుమతి తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఎవ్వరినీ ఉద్దేశ్య పూర్వకంగా జైల్లో పెట్టడం జరుగదని మంత్రి పొంగులేటి అన్నారు. ఒక్క ఈ రేస్ కార్ల కేసుకే కంగారు పడుతున్నారు.. రాబోయే రోజుల్లో అనేక కేసులు రానున్నాయని మంత్రి తెలిపారు. ఐపీఆర్, విద్యుత్ శాఖలకి చెందిన అనేక కేసులు ఇంకా రావచ్చు.. అన్ని కేసులు వస్తే మీరు అంతరిక్షంలో దాక్కుంటారేమో అన్న అనుమానాలు వస్తున్నాయని పేర్కొన్నారు. పేదోడికి చెందిన ఆస్తులను కొల్లగొట్టిన ఎవ్వరినీ వదిలిపెట్టం.. ఎంత పెద్ద దొర ఆయిన వదిలిపెట్టేది లేదన్నారు. విదేశాలలో ఉన్న తొత్తూ.. సంస్థకు ఇచ్చిన డబ్బులు అన్ని రాబడతామని తెలిపారు. మరోవైపు.. ఫోన్ ట్యాపింగ్ చిన్న విషయం కాదు.. ఖమ్మం జిల్లాలో తన ఫోన్ కూడా ట్యాపింగ్ చేశారన్నారు. అన్ని అంశాలు రాబోతున్నాయని మంత్రి చెప్పారు.

## భారత్- ఇండోనేషియా దళాల 'గరుడ శక్తి' విన్యాసాలు భళా!




జకార్తా: 'గరుడ్ శక్తి' పేరిట భారత్, ఇండోనేషియా ప్రత్యేక బలగాల ఉమ్మడి విన్యాసాలు ఆకట్టుకుంటున్నాయి. ఇరు దేశాల మధ్య సైనిక సహకారం, అవగాహనే లక్ష్యంగా నవంబర్ 1న జకార్తాలో ప్రారంభమైన ఈ ప్రత్యేక దళాల విన్యాసాలు నవంబర్ 12వరకు కొనసాగనున్నాయి. ఇందులో భాగంగా భారత్ నుంచి 25మంది సిబ్బందితో కూడిన బృందం జకార్తాలోని సిజాంటుంగ్కు బయల్దేరి వెళ్లి అక్కడి సైనికులతో కలిసి విన్యాసాల్లో పాల్గొంది. భారత్ తరఫున పారాచూట్ రెజిమెంట్ (స్పెషల్ ఫోర్సెస్) నుంచి సైనికులు ప్రాతినిధ్యం వహించగా.. ఇండోనేషియా నుంచి 40 మంది సైనిక సిబ్బందితో కూడిన ప్రత్యేక దళం కొపాసస్ ప్రాతినిధ్యం వహించింది. 'గరుడ్ శక్తి 24 'లో భాగంగా నిర్వహించిన ఈ విన్యాసాలు ఇరు దేశాలకు చెందిన ప్రత్యేక దళాల మధ్య పరస్పర అవగాహన, ద్వైపాక్షిక సహకారం పెంపొందించడంతో పాటు వ్యూహాత్మక సైనిక విన్యాసాల రిహార్సల్స్ ద్వారా పరస్పర చర్యలను మెరుగుపరుచుకోవడమే లక్ష్యంగా కొనసాగుతున్నాయి. ప్రత్యేక ఆపరేషన్లకు ప్రణాళిక, పర్యవేక్షణ, ప్రత్యేక దళాల నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, ఆయుధాలు, పరికరాలు, ఆవిష్కరణలు, ఎత్తుగడలపై సమాచారాన్ని పంచుకోవడం వంటివి కీలకాంశాలుగా ఉన్నాయి. ఈ విన్యాసాల ద్వారా అటవీ ప్రాంతాల్లో సంయుక్త ఆపరేషన్లు చేపట్టడం, ఉగ్రవాదుల శిబిరాలపై దాడులు వంటి అంశాలపై ప్రత్యేక దళాల నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం, ఇరు సైన్యాల మధ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడం, ఉత్తమ అభ్యాసాలను షేర్ చేసుకోనే అవకాశం కలుగుతుంది. ఇరు దేశాలకు చెందిన బలగాల జీవన శైలి, సంస్కృతులను తెలుసుకొనేందుకు వీలు కలుగుతుంది. రెండు స్నేహపూర్వక దేశాల మధ్య ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతమయ్యేందుకు దోహదం చేస్తుంది.

## ట్రంప్-పుతిన్ మధ్య ఎలాంటి సంభాషణ జరగలేదు.. రష్యా వెల్లడి



అమెరికా అధ్యక్షుడిగా విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్.. రష్యా అధ్యక్షుడు పుతిన్తో ఫోన్లో సంభాషించినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఉక్రెయిన్పై యుద్ధం ముగించాలంటూ పుతిన్కు ట్రంప్ సూచించినట్లు వార్తలు వచ్చాయి. గురువారం ఫ్లోరిడాలోని తన ఎస్టేట్ నుంచి ట్రంప్.. పుతిన్తో ఫోన్లో మాట్లాడినట్లు వాషింగ్టన్ పోస్ట్ కథనం వెలువరించింది. దీనిపై రష్యా తాజాగా స్పందించింది. ట్రంప్-పుతిన్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణ జరగలేదని.. ఆ వార్తలన్నీ పూర్తి అవాస్తవమని రష్యా కొట్టిపారేసింది. రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ నుంచి ఒక ప్రకటన వెలువడింది. తాను అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైతే ఒక్క రోజులో ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ముగిస్తానంటూ అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్ ప్రచారం చేశారు. ఇందులో భాగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో ట్రంప్ ఫోన్లో మాట్లాడారు. తాను యుద్ధాన్ని ప్రారంభించబోనని, దాన్ని ముగించేందుకు సాయం చేస్తానంటూ ట్రంప్ భరోసానిచ్చారు. ఈ నేపథ్యంలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్తో కూడా ట్రంప్ మాట్లాడినట్లు కథనాలు పేర్కొన్నాయి. తాజాగా ఈ సమాచారం పూర్తిగా తప్పుడు సమాచారం అని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ సోమవారం స్పష్టం చేశారు. రష్యా-యూఎస్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణ జరగలేదని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే డొనాల్డ్ ట్రంప్కు పుతిన్ అభినందనలు తెలిపారు. ట్రంప్ ధైర్యవంతుడు అని.. ఆయనతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఉక్రెయిన్ వివాదానికి 24 గంటల్లో ముగింపు పలకగలనన్న ట్రంప్ సూచనను గతంలో క్రెమ్లిన్ స్వాగతించింది.ం

## ఏసీ బస్సుల్లో మెట్రో బస్ పాస్లకు 10శాతం రాయితీ!



హైదరాబాద్: టీజీఎస్ఆర్టీసీ మెట్రో ఎక్స్ప్రెస్ బస్పాస్ కలిగిన ప్రయాణికులకు శుభవార్త అందించింది. తమ వద్ద ఉన్న బస్పాస్లతో లహరి, రాజధాని, గరుడ ప్లస్, ఈ-గరుడ, తదితర ఏసీ సర్వీసుల్లో ప్రయాణిస్తే టికెట్పై 10 శాతం రాయితీని టీజీఎస్ఆర్టీసీ ప్రకటించింది. తెలంగాణ తోపాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అన్ని టీజీఎస్ఆర్టీసీ ఏసీ బస్సుల్లో ఈ డిస్కౌంట్ వర్తిస్తుందని తెలిపింది. మెట్రో ఎక్స్ప్రెస్తో పాటు మెట్రో డిలక్స్, గ్రీన్ మెట్రో, ఎయిర్ పోర్ట్ పుష్పక్ బస్పాస్ కలిగిన ప్రయాణికులు ఈ రాయితీని పొందవచ్చు. వచ్చే ఏడాది జనవరి 31 వరకు 10 శాతం రాయితీ అమల్లో ఉంటుందని పేర్కొంది. 'హైదరాబాద్లో సుమారు 70 వేల వరకు మెట్రో ఎక్స్ప్రెస్ బస్ పాసులున్నాయి. వారిలో ఎక్కువ మంది వీకెండ్లో సొంతూళ్లకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలోనే బస్పాసుదారుల సౌకర్యార్థం ఏసీ సర్వీసుల్లో 10 శాతం రాయితీని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. సంస్థ అధికారిక వెబ్సైట్ https://tgsrtcbus.in లో ముందస్తు రిజర్వేషన్ చేసుకుని రాయితీని పొందవచ్చు. జనరల్ బస్పాస్ దారులు 10 శాతం డిస్కౌంట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాం' అని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు.



# స్పోర్ట్స్ న్యూస్

## టీమిండియా లేకుంటే చాంపియన్స్ ట్రోఫీ లేనట్లే!

చాంపియన్స్ ట్రోఫీ-2025 ఆడేందుకు టీమిండియాను పాకిస్తాన్‌కు పంపే ప్రసక్తే లేదని భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కుండబద్దలు కొట్టింది. ఈ మేరకు తమ నిర్ణయాన్ని అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ)కి ఈ- మెయిల్ ద్వారా తెలిపింది.ఈ విషయాన్ని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఆదివారం ధ్రువీకరించింది.

పాక్ ప్రభుత్వానికి లేఖ

బీసీసీఐ నిర్ణయాన్ని తమకు తెలియజేస్తూ ఐసీసీ మెయిల్ పంపిందని పీసీబీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ విషయం గురించి తాము పాక్ ప్రభుత్వానికి లేఖ పంపామని.. ప్రభుత్వ సూచనలు, సలహా మేరకు అంతిమ నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది.అయితే, అంతకంటే ముందే పీసీబీ చీఫ్ మొహ్సిన్ నక్వీ మాట్లాడుతూ.. టీమిండియా తమ దేశానికి తప్పక రావాలని.. ఐసీసీ టోర్నీ విషయంలో హైబ్రిడ్ విధానం కుదరదని పేర్కొన్నాడు.ఈ పరిణామాల నేపథ్యంలో పాక్, భారత మాజీ క్రికెటర్లు ఈ అంశంపై తమ అభిప్రాయాలు పంచుకుంటున్నారు. ఇందులో భాగంగా టీమిండియా మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా మాట్లాడుతూ.. పీసీబీకి గట్టి కౌంటర్ ఇచ్చాడు.

ఆదాయానికి భారీగా గండి

"అవును.. ఇది ఐసీసీ ఈవెంటే! బ్రాడ్‌కాస్టర్లు అందుకే డబ్బు కూడా చెల్లించారు. అయితే, ఒకవేళ ఈ టోర్నీలో టీమిండియా పాల్గొనకపోతే.. మ్యాచ్ ప్రసారకర్తలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రారు.ఆర్థికంగా ఒకరకమైన సంక్షోభం ఏర్పడుతుంది. ఒకవేళ టీమిండియా ఈ టోర్నీలో ఆడకపోతే ఆదాయానికి భారీగా గండిపడుతుంది. గతేడాది వన్డే వరల్డ్‌కప్-2023 కోసం పాకిస్తాన్ జట్టు భారత్‌కు వచ్చేటపుడు పీసీబీ చీఫ్ మేము శత్రు ప్రదేశంలో అడుగుపెట్టబోతున్నామని అన్నారు.

టీమిండియా లేకపోతే ఈసారి చాంపియన్స్ ట్రోఫీ లేనట్లే

ఒకవేళ పాకిస్తాన్ గనుక భవిష్యత్తులో టీమిండియాతో ఆడొద్దని అనుకుంటే.. అందుకు తగ్గట్లుగానే ప్రభావం ఉంటుంది. అదే విధంగా.. టీమిండియా పాకిస్తాన్‌తో ఆడకపోతే ఆ ప్రభావం మరింత తీవ్రస్థాయిలో ఉంటుంది. ఎందుకంటే.. ఇది ఆర్థికాంశాలతో ముడిపడి ఉంది.పాకిస్తాన్ ఇప్పుడు డిమాండ్ చేసే స్థితిలో లేదన్నది చేదు నిజం. ఒకవేళ టీమిండియా లేకపోతే ఈసారి చాంపియన్స్ ట్రోఫీ కూడా ఉండదు. పాకిస్తాన్‌తో సహా ప్రతీ జట్టు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి" అని ఆకాశ్ చోప్రా చెప్పుకొచ్చాడు. కాగా వచ్చే ఏడాది ఫిబ్రరి- మార్చి నెలలో జరుగబోయే చాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య హక్కులను పాకిస్తాన్ దక్కించుకుంది. ఈ మెగా టోర్నీలో పాకిస్తాన్ డిఫెండింగ్ చాంపియన్ హోదాలో దిగనుండగా.. గతేడాది వన్డే వరల్డ్‌కప్‌లో సత్తా చాటిన టీమిండియా, చాంపియన్ ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, అఫ్గనిస్తాన్, న్యూజిలాండ్ బంగ్లాదేశ్, ఇంగ్లండ్ తదితర దేశాలు ఈ టోర్నీకి అర్హత సాధించాయి.



## సూర్యకుమార్ యాదవ్ రికార్డును సమం చేసిన హసరంగ



శ్రీలంక స్టార్ స్పిన్నర్ వనిందు హసరంగ ఓ అరుదైన ఘనత సాధించాడు. టీ20ల్లో అత్యధిక ప్లేయర్ల ఆఫ్ ద సిరీస్ అవార్డులు దక్కించుకున్న ఆటగాళ్ల జాబితాలో సూర్యకుమార్ యాదవ్, బాబర్ ఆజమ్, డేవిడ్ వార్నర్, షకీబ్ అల్ హసన్‌లతో కలిసి రెండో స్థానంలో నిలిచాడు. ప్రస్తుతం హసరంగ ఖాతాలో ఐదు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు ఉన్నాయి. అలాగే సూర్యకుమార్ యాదవ్, బాబర్ ఆజమ్, డేవిడ్ వార్నర్, షకీబ్ అల్ హసన్ పేరిట కూడా ఐదు ఐదు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు ఉన్నాయి. హసరంగ 23 టీ20 సిరీస్‌ల్లో ఐదు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు గెలుచుకుంటే.. స్కై 22 సిరీస్‌ల్లో, బాబర్ ఆజమ్ 35, వార్నర్ 42, షకీబ్ 45 సిరీస్‌ల్లో ఐదు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు గెలుచుకున్నారు. టీ20ల్లో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు గెలుచుకున్న రికార్డు టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి పేరిట ఉంది. విరాట్ 46 సిరీస్‌ల్లో ఏడు సార్లు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు గెలుచుకున్నాడు. కాగా, తాజాగా న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో హసరంగ ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు గెలుచుకున్నాడు. ఇది అతనికి ఐదో ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు. ఇదిలా ఉంటే, న్యూజిలాండ్‌తో నిన్న (నవంబర్ 10) జరిగిన రెండో టీ20లో శ్రీలంక జట్టు 109 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేక ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్.. హసరంగ (4-1-17-4), మతీశ పతిరణ (4-1-11-3, నువాన్ తుషార (4-0-22-2), తీక్షణ (3.3-0-16-1) దెబ్బకు 19.3 ఓవర్లలో 108 పరుగులకు ఆలౌట్ కాగా.. శ్రీలంక ఈ మాత్రం స్కోర్‌ను కూడా ఛేదించలేక 19.5 ఓవర్లలో 103 పరుగులకే కుప్పకూలింది. ఫలితంగా న్యూజిలాండ్ 5 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ గెలుపులో న్యూజిలాండ్ రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 1-1 సమం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో హ్యాట్రిక్ వికెట్లు తీసి శ్రీలంక పతనానికి బీజం వేసిన లోకీ ఫెర్గూసన్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించగా.. రెండు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో ఆరు వికెట్లు తీసిన హసరంగకు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు దక్కిం


## వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్.. బంగ్లాదేశ్ జట్టు ప్రకటన!

### స్టార్ ప్లేయర్ దూరం

వెస్టిండీస్‌తో జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం 15 మంది సభ్యులతో కూడిన తమ జట్టును బంగ్లాదేశ్ క్రికెట్ ప్రకటించింది. ఈ జట్టుకు నజ్ముల్ షాంటో సారథ్యం వహించాడు. అదేవిధంగా విండీస్‌తో సిరీస్‌కు స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ ముష్ఫికర్ రహీం దూరమయ్యాడు. షార్జా వేదికగా అఫ్గానిస్తాన్‌తో జరిగిన మొదటి వన్డేలో ముష్ఫికర్ ఎడమ చేతి చూపుడు వేలికి గాయమైంది. దీంతో సిరీస్ మధ్యలోనే రహీం వైదొలిగాడు. అతడు తిరిగి మళ్లీ విండీస్‌తో వన్డే సిరీస్ సమయానికి కోలుకునే అవకాశమున్నట్లు బంగ్లా క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. ఇక వెటరన్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్‌హసన్‌ను ఈ సిరీస్‌కు కూడా సెలక్టర్లు ఎంపిక చేయలేదు. దీంతో అతడి కెరీర్ ముగిసినట్లే చెప్పుకోవాలి. ఇంతకుముందు దక్షిణాఫ్రికా సిరీస్‌కు అతడిని బంగ్లా సెలక్టర్లు పరిగణలోకి తీసుకోలేదు. కాగా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఈ సిరీస్ జరగనుంది. ఆంటిగ్వా వేదికగా నవంబర్ 22 నుంచి ఇరు జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది.

**విండీస్‌తో టెస్టులకు బంగ్లా జట్టు**

నజ్ముల్ హుస్సేన్ శాంటో (కెప్టెన్), షద్మాన్ ఇస్లాం, మహ్మదుల్ హసన్ జాయ్, జాకీర్ హసన్, మోమినుల్ హక్ షోరబ్, మహిదుల్ ఇస్లాం అంకోన్, లిట్టన్ దాస్ (వికెట్ కీపర్), జాకర్ అలీ అనిక్, మెహిదీ హసన్ మిరాజ్ (వైస్ కెప్టెన్), తైజుల్ ఇస్లాం, షోరిఫుల్ ఇస్లాం, తస్కిన్ అహ్మద్ , హసన్ మహమూద్, నహిద్ రాణా, హసన్ మురాద్





## ఉతికి ఆరేసిన బట్లర్.. 115 మీటర్ల భారీ సిక్సర్

**వెస్టిండీస్‌తో నిన్న (నవంబర్ 10) జరిగిన రెండో టీ20లో ఇంగ్లండ్ స్టార్ ఆటగాడు జోస్ బట్లర్ మెరుపు ఇన్నింగ్స్‌తో విరుచుకుపడ్డాడు. ఈ మ్యాచ్‌లో బట్లర్ 45 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్ల సాయంతో 83 పరుగులు చేశాడు. బట్లర్ సునామీ ఇన్నింగ్స్ కారణంగా ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో బట్లర్ బాదిన ఓ సిక్సర్ మ్యాచ్ మొత్తానికే హైలైట్‌గా నిలిచింది. గుడకేశ్ మోటీ బౌలింగ్ బట్లర్ బాదిన ఈ సిక్సర్ 115 మీటర్ల దూరంలో వెళ్లి పడింది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ తొమ్మిదో ఓవర్‌లో ఇది జరిగింది. మోటీ లెంగ్త్ బాల్‌ను వేయగా.. బట్లర్ క్రీజ్ దాటి ముందుకు వచ్చి భారీ షాట్ ఆడాడు. బట్లర్ హార్డ్ హిట్టింగ్ దెబ్బకు బంతి స్టేడియం దాటి బయటపడింది. మ్యాచ్ విషయానికొస్తే.. వెస్టిండీస్ నిర్దేశించిన 159 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్.. బట్లర్ ఉతికి ఆరేయడంతో 14.5 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి గమ్యాన్ని చేరుకుంది. విల్ జాక్స్ (29 బంతుల్లో 38) ఓ మోస్తరు స్కోర్‌తో రాణించగా.. లియామ్ లివింగ్‌స్టోన్ (23 నాటౌట్), జాకబ్ బేతెల్ (2 నాటౌట్) ఇంగ్లండ్‌ను విజయతీరాలకు చేర్చారు. తొలి టీ20లో మెరుపు సెంచరీ చేసిన ఫిల్ సాల్ట్ ఈ మ్యాచ్‌లో గోల్డన్ డకౌట్‌గా వెనుదిరిగాడు. విండీస్ బౌలర్లలో రొమారియో షెపర్డ్ 2 వికెట్లు పడగొట్టగా.. అకీల్ హొసేన్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. అంతకుముందు విండీస్ తొలుత బ్యాటింగ్ చేస్తూ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 158 పరుగులు చేసింది. రోవ్‌మన్ పావెల్ 41 బంతుల్లో 43 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా.. రొమారియో షెపర్డ్ (22), నికోలస్ పూరన్ (14), రోస్టన్ ఛేజ్ (13), మాథ్యూ ఫోర్డ్ (13 నాటౌట్) రెండంకెల స్కోర్లు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో మౌస్లీ, లివింగ్‌స్టోన్, సకీబ్ మహమూద్ తలో 2 వికెట్లు తీసి విండీస్ బ్యాటర్లను కుదురుకోనివ్వలేదు. జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్ చెరో వికెట్ దక్కించుకున్నారు. ఈ మ్యాచ్‌లో గెలుపుతో ఇంగ్లండ్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0 ఆధిక్యంలోకి వెళ్లింది. తొలి టీ20లో ఇంగ్లండ్ 8 వికెట్ల తేడాతో గెలుపొందిన విషయం తెలిసిందే. సెయింట్ లూసియా వేదికగా నవంబర్ 14న మూడో టీ20 జరుగనుంది.**

# ఈ కిల్లర్ లేడీ బాస్ ఎవరబ్బా?



అనన్య పాండే పరిచయం అవసరం లేదు. %-%లైగర్%-% చిత్రంతో సౌత్‌కి పరిచయమైంది ఈ బ్యూటీ. నటుడు చంకీ పాండే నటవారసురాలిగా సినీరంగ ప్రవేశం చేసిన అనన్య తనదైన ప్రతిభతో వరుసగా అవకాశాలను అందుకుంటోంది. మరోవైపు అనన్య సోషల్ మీడియా పోస్టులు ఇంటర్నెట్ లో హాట్ టాపిక్ గా మారుతున్నాయి. తాజాగా అనన్య షేర్ చేసిన ఫోటోషూట్ నెటిజనుల్లో చర్చగా మారింది. అనన్య బాస్ లేడీ వైబ్స్ గురించి యూత్ విస్తృతంగా చర్చించుకుంది. వైట్ షర్ట్ - టై కాంబినేషన్ తో ఈ బ్యూటీ ఇస్మార్ట్ బ్లేజర్ ని ధరించి డ్యాషింగ్ గా కనిపించింది.ఈ ఫోటోషూట్ కి %--%నా ఉద్దేశ్యం వ్యాపారం .. చఇండియన్ స్పోర్ట్స్ హానర్స్ అవార్డులు..%--% అంటూ గమ్మత్తయిన ట్యాగ్ ని జోడించింది. ఇది డ్రెస్ కోడ్ తాలూకా థీమ్ ని ఎలివేట్ చేస్తోంది. అనన్య స్టన్నింగ్ లుక్ పై యువతరం ప్రశంసలు కురిపిస్తున్నారు. సోషల్ మీడియాల్లో లవ్ హార్ట్ ఈమోజీలను షేర్ చేస్తున్నారు. కిల్లర్ బాస్ లేడీ ఎవరబ్బా? అంటూ ఒక అభిమాని ఈ ఫోటోలను సోషల్ మీడియాల్లో వైరల్ చేసారు. ప్రస్తుతం ఈ లుక్ వెబ్ లో వైరల్ గా దూసుకెళుతోంది. అనన్య నటప్రస్థానం పరిశీలిస్తే... 2019లో స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 , పతి పత్నీ ఔర్ వోతో చిత్ర పరిశ్రమలోకి ప్రవేశించిన అనన్య ప్రారంభ చిత్రాలు మిశ్రమ సమీక్షలను అందుకున్నా కానీ, ప్రతిభ పరంగా మైమరిపించింది. ఉత్తమ ఆరంగేట్ర నటిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డును అందుకుంది. సినిమాలు ఫ్లాపైనా కానీ డ్రీమ్ గర్ల్ 2, గెహ్రైయాన్ (2022), ఖో గయే హమ్ కహాన్ (2023) చిత్రాలతో నటిగా మంచి పేరు తెచ్చుకుంది. తొలి చిత్రం స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2లో, టైగర్ ష్రాఫ్ మరియు తారా సుతారియాతో కలిసి నటించింది. ఆరంభం అంతంత మాత్రమే అని విమర్శలు ఎదురైనా కానీ, నెమ్మదిగా పాత్రల ఎంపికలో వైవిధ్యం కనబరచడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. 2019 రీమేక్ %-%పతి పత్నీ ఔర్ వో%-%లో అనన్య నటనకు మంచి పేరు వచ్చింది. ఇటీవల అనన్య పాండే %జు=గా%లో కనిపించింది. ఈ చిత్రం అభిమానులు, విమర్శకుల నుండి సానుకూల స్పందనలను పొందింది. తదుపరి అనన్య %-%కాల్ మి బే%-% సీజన్ 2లోను నటించింది. అక్షయ్ కుమార్, ఆర్.మాధవన్‌లతో ధర్మ ప్రొడక్షన్స్ సినిమాలోను అనన్య నటిస్తోంది.

# గులాబీ అందంతో కియారా మాయ



బాలీవుడ్ గ్లామరస్ బ్యూటీ కియారా అద్వానీ ఎలా కనిపించినా అందరి ఫోకస్ తనవైపుకు తిప్పేసుకుంటుంది. ఇక సోషల్ మీడియాలో అమెకున్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఎలాంటి ఫొటో పోస్ట్ చేసినా కూడా ఇట్టే వైరల్ అవుతుంటాయి. ఇక లేటెస్ట్ ఫోటోషూట్‌లో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ గులాబీ పువ్వులతో ఆకట్టుకునే లుక్‌లో దర్శనమిచ్చింది. / తెలుపు రంగు డ్రెస్‌పై ఎరుపు పూల డిజైన్ చేసిన ఈ ఔట్‌ఫిట్ ఆమె అందాన్ని మరింత హైలైట్ చేసింది. చేతిలో గులాబీ పువ్వుతో సరదాగా ఫోజులిచ్చిన కియారా, ఏదో ప్రత్యేకమైన ఫీలింగ్‌ను వ్యక్తం చేస్తూ కనిపించింది. ఈ ఫోటోలో ఆమె సింప్లిసిటీతో పాటు ఒక రొమాంటిక్ టచ్ కూడా కనిపిస్తోంది. ఆమె తన మేకప్, జ్యువెలరీ ఎంపికలు అంతా చాలా సింపుల్‌గా ఉండగా, ఈ రొజాల డిజైన్‌తో ఆమె లుక్ మరింత ఎలెగెంట్‌గా కనిపించింది. తన సహజ సొగసును మరింత ఎలివేట్ చేసేలా ఆమె అందాల ప్రదర్శన నెటిజన్లను ఆకర్షించింది. నాజూకైన పోజులు, మెరుస్తున్న లుక్స్‌తో కియారా ఈ ఫోటోషూట్‌లో ప్రత్యేకంగా నిలిచింది. ఈ ఫోటోలను ఆమె సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అవి వైరల్‌గా మారాయి. కియారా అద్వానీ ప్రస్తుతం బాలీవుడ్‌లో బిజీ హీరోయిన్ గా దూసుకుపోతోంది. 'కబీర్ సింగ్' వంటి సూపర్ హిట్ సినిమాలతో అమ్మడు టాప్ హీరోయిన్లలో ఒకరిగా నిలిచింది. నటిగా, గ్లామర్ క్వీన్, స్టైలిష్ ఐకాన్‌గా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది. ఈ ఫోటోషూట్‌లో ఆమె డిఫరెంట్ లుక్ అభిమానులకు పెద్ద ఉత్సాహాన్ని కలిగించింది. ఇప్పటికి కియారా పలు హిందీ చిత్రాలతో పాటు సౌత్ ఇండియన్ సినిమాల్లోనూ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. 'భరత్ అనే నేను' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయం అయిన కియారా, ఇప్పుడు రామ్ చరణ్ సరసన 'గేమ్ చేంజర్' చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమా కోసం ఆమె అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. జనవరి 10న గేమ్ ఛేంజర్ విడుదల కానున్న విషయం తెలిసిందే.



# మృణాల్ మెహబూబా అవతార్ వైరల్

సీతారామం- మొదలు ఎన్నో క్లాసిక్ హిట్స్ లో అద్భుత నటప్రదర్శనతో హృదయాలను గెలుచుకుంది మృణాల్ ఠాకూర్. ఈ బ్యూటీ హిందీ చిత్రసీమలోను రాణిస్తోంది. అక్కడ అగ్ర హీరోల సరసన నటిస్తూ .. ఇరుగు పొరుగు భాషల్లో ఏ అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. ముఖ్యంగా టాలీవుడ్ కి డియరెస్ట్ హీరోయిన్ గా మారిపోయింది. ఇటీవలే ప్రభాస్ కల్కి 2989 ఏడిలో మృణాల్ అతిథి పాత్ర ఎంతగానో ఆకట్టుకుంది. / ఇక మృణాల్ కి సోషల్ మీడియాల్లోను భారీ ఫాలోయింగ్ ఉంది. ఈ భామ ఇన్ స్టాలో త్రోబ్యాక్ ఫోటోషూట్ ఒకటి తిరిగి అంతర్జాలంలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోషూట్‌లో మృణాల్ నిజానికి మెహబూబాను తలపిస్తోందని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. ఎంపిక చేసుకున్న డిజైనర్ దుస్తుల్లో మృణాల్ సంథింగ్ స్పెషల్ గా కనిపిస్తోందంటూ ఫ్యాన్స్ వ్యాఖ్యానిస్తున్నారు. డిజైనర్ లెహంగా దానిపై దుపట్టాతో మృణాల్ ఒక రకంగా రాణిని తలపిస్తోంది. ప్రస్తుతం ఈ అరుదైన ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా దూసుకెళుతోంది.



# శర్వానంద్ హీరోయిన్ స్టన్నింగ్ శారీ లుక్

సుర్వీన్ చావ్లా పరిచయం అవసరం లేదు. టాలీవుడ్ బాలీవుడ్‌లో ఈ భామ నటిగా కెరీర్ పథాన్ని కొనసాగించింది. కానీ ఆశించిన స్థాయికి ఎదగడంలో స్టార్ డమ్ ని అందుకోవడంలో తడబడింది. మంచు మోహన్ బాబు- శర్వానంద్ కథానాయకులుగా నటించిన - రాజు మహారాజు - చిత్రంలో శర్వానంద్ కి జోడీగా నటించిన సుర్వీన్ అంతకుముందు రాజశేఖర్ తోను ఓ సినిమాలో నటించింది. / 2023 లో వివాదాస్పద - రానా నాయుడు - వెబ్ సిరీస్ లోను ఈ భామ నటించింది. దగ్గుబాటి వెంకటేష్, రానా ప్రధాన పాత్రలు పోషించిన ఈ వెబ్ సిరీస్ పై రకరకాల విమర్శలు వెల్లువెత్తాయి. ఈ సిరీస్ సుర్వీన్ కి చివరి సౌత్ ఆఫర్.
ఇప్పుడు రానా నాయుడు రెండో సీజన్ తెరకెక్కుతోంది. ఇందులో అర్జున్ రాంపాల్ ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్టు కథనాలు వచ్చినా, సుర్వీన్ చేరిందా లేదా? అన్నదానిపై స్పష్టత లేదు. మరోవైపు సుర్వీన్ నిరంతరం సోషల్ మీడియాల్లో వరుస ఫోటోషూట్లతో యువతరం హృదయాలను గెలుచుకుంటోంది. తాజాగా ఈ భామ సాంప్రదాయ చీర లో ఎంతో ముచ్చటగా కనిపించింది. చాక్లెట్ బ్రౌన్ కలర్... గోల్డ్ కలర్ కాంబినేషన్ లో స్పెషల్ డిజైనర్ శారీ కాంబినేషన్ బ్లౌజ్ సుర్వీన్ అందాన్ని పదింతలు పెంచాయి. సుర్వీన్ డ్యాషింగ్ లుక్స్ మైమరిపించాయి. ఫోటోషూట్ కోసం ఎంపిక చేసుకున్న చాక్లెట్ బ్రౌన్ బ్యాక్ గ్రౌండ్ అదనపు హంగును చేర్చిందని చెప్పాలి. ప్రస్తుతం సుర్వీన్ ఫోటోషూట్ వెబ్ లో వేగంగా దూసుకుపోతోంది. సుర్వీన్ చావ్లా గతాన్ని పరిశీలిస్తే... చిన్న స్క్రీన్ నుండి పెద్ద తెరకు పరిచయమైన బ్యూటీగా సుపరిచితురాలు. కహీ తో హోగా, కజ్జల్ వంటి షోలతో సుర్వీన్ తన నటనా జీవితాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత అగ్లీ, హేట్ స్టోరీ 2, క్రియేచర్ 3డి తదితర చిత్రాలతో వెండితెరపై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. సుర్వీన్ అందం ఆకర్షణ ఎప్పుడూ యువతరంలో హాట్ టాపిక్. తన బోల్డ్ సెలి అవతార్ లకు భారీ ఫాలోయింగ్ ఉంది. కెరీర్ ప్రయాణంలో సహచర స్టార్లతో లింక్-అప్‌లు, సంబంధాలు వగైరా ప్రచారం ఉంది. అప్పటికే వివాహితుడైన అపూర్వ అగ్నిహోత్రితో సుర్వీన్ సంబంధం తీవ్రంగా చర్చకు వచ్చింది. కానీ సుర్వీన్ తో కొన్ని నెలల అనుబంధం తర్వాత అపూర్వ తిరిగి తన వైఫ్ కే ప్రాధాన్యతనిచ్చాడు.





EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com